

www.vibharenews.com

# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY








PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి మంగళవారం 01-11-2022 సంపుటి : 04 సంచిక : 63 పేజీలు : 4 వెల : రూ 3-00


## ఘనంగా ఏక్తా దివస్ నిర్వహణ

### పటేల్‌కు నివాళి అర్పించిన రాష్ట్రపతి, ప్రధాని





న్యూఢిల్లీ,అక్టోబర్31: భారత జాతి ఐక్యతకు కృషి చేసిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని కేంద్ర మంత్రి అమిత్ షా అన్నారు. ఢిల్లీలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా పటేల్ చౌక్ లోని ఆయన చిత్ర పటానికి అమిత్ షా, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా అక్టోబర్ 31న ఏక్తా దివస్ గా నిర్వహిస్తున్నట్లు అమిత్ షా తెలిపారు. దేశానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా, మంత్రి మీనాక్షి లేఖి పాల్గొన్నారు. ఇదిలావుంటే గుజరాత్‌లో సర్దార్ వల్లభాయి పటేల్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఏక్తానగర్‌లో రాష్ట్రీయ ఏక్తా దివస్ సందర్భంగా సర్దార్ వల్లభాయిపటేల్ విగ్రహానికి ప్రధాని మోడీ నివాళులర్పించారు. నర్మదా నదిలోని సర్ధార్ వల్లభాయి పటేల్ విగ్రహం పాదాలకు మోడీ పాలాభిషేకం నిర్వహించారు. ఏక్తా దివస్ వేడుకల్లో త్రివిధ దళాల పరేడ్ ఆకట్టుకుంది. భారత ఉక్కు మనిషి,

తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభ్ భాయి పటేల్ జయంతిని పురస్కరించుకుని ప్రధాని మోడీ.. స్టాచ్యు ఆఫ్ యూనిటీ వద్ద మరో పలు ప్రాజెక్టులను ప్రారంభించారు. స్టాచ్యూ ఆఫ్ యూనిటీ ఎదురుగా జంగిల్ సఫారీకి సమీపంలో ఏర్పాటు చేసిన మియావాకి ఫారెస్ట్ గా÷-డ్గ÷న్, భుల్బులయ్య పార్క్ ప్రాజెక్టులను ప్రధాని మోడీ ప్రజలకు అంకితం చేశారు.

## ప్రగతి అంటే అందమైన అంకెల రూపం కాదు.. వాస్తవంగా చూపాలి

### అధికారులకు సీఎం జగన్ దిశానిర్దేశం



తాడేపల్లి: వివరాల నమోదు సమగ్రంగా ఉంటేనే.. అభివృద్ధిలో ఏ స్థాయిలో ఉందో.. లక్ష్యాల సాధన దిశలో ఎక్కడున్నామో స్పష్టంగా తెలుస్తుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభిప్రాయపడ్డారు.సోమవారం తన క్యాంప్ కార్యాలయంలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై ఆయన సంబంధిత అధికారులతో సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా.. ప్రతి అంశంలోకూడా సాధించాల్సిన ప్రగతిపై క్షేత్రస్థాయిలో నిశిత పరిశీలన, పర్యవేక్షణ చేయాలని అధికార యంత్రాంగానికి, సీఎం జగన్ దిశానిర్దేశం చేశారు.సీఎం వైఎస్ జగన్ మాటల్లో.. గ్రామ, వార్డు సచివాలయాల రూపంలో మన ప్రభుత్వం విప్లవాత్మక నిర్ణయాలతో గొప్ప వ్యవస్థను తీసుకొచ్చింది. అలాంటి సచివాలయాల నుంచి నిరంతర పర్యవేక్షణ, చేస్తున్న ప్రగతికి సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయడం చాలా ముఖ్యమైన అంశం. లేకపోతే సుస్థిర ప్రగతి లక్ష్యాలను చేరుకునే ప్రయాణంలో వాస్తవికత దూరం అవుతుంది. ప్రగతి అనేది కేవలం అందమైన అంకెల రూపంలో చూపడం కాదు, అవి వాస్తవాలుగా కనిపించాలని స్పష్టం చేశారాయన.? ఆధార్ కార్డు నంబరు, వివరాలతో సహ డేటా నిక్షిప్తం చేయడంతోపాటు ... వచ్చిన మార్పులను చెప్పగలిగేలా ప్రగతి కనిపించాలి. ఏమైనా సమస్యలు ఉంటే.. వాటిని గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలోనే గుర్తించి పరిష్కారాలు కూడా చూపాలి. ఉదాహరణకు.. రక్తహీనతను నివారించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. దీనికోసం సంపూర్ణ పోషణ, సంపూర్ణ పోషణ ప్లస్ అమలు చేస్తున్నాం. వీటిని అందుకుంటున్న మహిళల ఆరోగ్యంపై పర్యవేక్షణ కచ్చితంగా ఉండాలి. ఆడపడుచులకు సరైన ఆహారం అందుతుందా? లేదా? అనేదానిపై గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలోనే నిశిత దృష్టి ఉండాలి. గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బందికి ఆ స్థాయిలో బాధ్యత, జవాబుదారీతనం ఉండాలి. ప్రభుత్వంలో వివిధ విభాగాల తరపున గ్రామ వార్డు సచివాలయాల్లో సిబ్బంది ఉన్నారు. తాము అనుకుంటున్న లక్ష్యాల సాధనకు గ్రామ, వార్డు సచివాలయాలను చోదక శక్తిలా వాడుకుని అందులోని సిబ్బందిని పూర్తి స్థాయిలో భాగస్వాములు చేయాలి. సుస్థిర లక్ష్యాల సాధనలో గ్రామ, వార్డు సచివాలయాలు యూనిట్‌గా ఉండాలి. అలాగే..? సచివాలయాల్లో సిబ్బంది పనితీరుపై పర్యవేక్షణకు మండలాల వారీగా వివిధ విభాగాలకు చెందిన అధికారులు ఉండాలి. వీరు సచివాయాల్లోని ఆయా విభాగాలకు చెందిన సిబ్బంది పనితీరుపై పర్యవేక్షణ చేయాలి. దీనికి సంబంధించి ఎస్‌ఓపీలను రూపొందించుకోవాలి. ప్రభుత్వంలో ప్రతి విభాగానికి చెందిన విభాగాధిపతి ప్రతినెలలో రెండు సార్లు గ్రామ, వార్డు సచివాలయాలను సందర్శించాలి. ఆ శాఖకు చెందిన సచివాలయ ఉద్యోగులు ఏరకంగా పనిచేస్తున్నారు? ప్రగతి లక్ష్యాల సాధన దిశగా ఏ రకంగా పనిచేస్తున్నారు? అనేది పరిశీలన చేయాలి.

## రేప్ నిర్ధారణ కోసం బాధితురాలికి టూ ఫింగర్ టెస్ట్ దుర్మార్గం: సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ: అత్యాచార బాధితురాలిపై నిజంగా అత్యాచారం జరిగిందా లేదా.. అనేది నిర్ధారించడానికి టూ ఫింగర్ టెస్ట్ (యోని లాక్సిటీని తెలుసుకోవడానికి చేసే పరీక్ష) చేయడం దారుణం, దుర్మార్గమని సుప్రీంకోర్టు పేర్కొన్నది. ఇది ఒక కాలం తీరిన పాలకాలపు పరీక్షా పద్ధతి అని, స్త్రీలపట్ల వివక్షకు నిదర్శనమని సర్వోన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ఈ టూ ఫింగర్ పరీక్షా పద్ధతి సమాజంలో ఇప్పటికీ అమలులో ఉండటం దురదృష్టకరమని కోర్టు అభిప్రాయపడింది.దేశంలో రేప్ బాధితులపై ఇలాంటి వివక్షపూరిత పరీక్షలు జరగకుండా కేంద్ర సర్కారు అడ్డుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. అత్యాచారం, హత్య కేసులో నేరస్తుడిగా ఉన్న వ్యక్తిని నిర్దోషిగా ప్రకటిస్తూ జార్ఖండ్ హైకోర్టు ఇచ్చిన తీర్పును.. జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ హిమాకోహ్లీలతో కూడిన సుప్రీం ధర్మాసనం సోమవారం తోసిపుచ్చింది. అతడిని దోషిగా పేర్కొంటూ అంతకుముందు ట్రయల్ కోర్టు ఇచ్చిన తీర్పును ఉన్నత న్యాయస్థానం సమర్థించింది.టూ ఫింగర్ టెస్ట్ మహిళల గౌరవం, గోప్యతకు భంగం కలిగించేలా ఉందని, కాబట్టి ఇలాంటి పరీక్షలను నిలిపివేయాలని దశాబ్దం క్రితమే సుప్రీంకోర్టు తన తీర్పును ప్రకటించిందని ధర్మాసనం తెలియజేసింది. యోని లాక్సిటీని పరీక్షించే ప్రక్రియ మహిళల గౌరవానికి భంగకరమని, లైంగికంగా యాక్టివ్‌గా ఉన్న మహిళ తనపై రేప్ జరిగిందని చెప్పినా నమ్మకుండా.. ఇలాంటి పాతకాలపు పరీక్షలు చేయడం దారుణమని పేర్కొన్నది.ఇక నుంచి ఈ టూ ఫింగర్ టెస్ట్ నిర్వహించే ఏ వ్యక్తిని అయినా దుష్ప్రవర్తనకు పాల్పడిన వాడిగా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందని సుప్రీంకోర్టు హెచ్చరించింది. దానికి బదులుగా మహిళల గౌరవానికి ఎలాంటి భంగం వాటిల్లనివ్వని అధునాతన పరీక్షలను అందుబాటులోకి తీసుకురావాలని సూచించింది. ప్రభుత్వ, ప్రైవేటు వైద్య కళాశాలల పాఠ్యాంశాల నుంచి టూ ఫింగర్ టెస్ట్‌కు సంబంధించిన స్టడీ మెటీరియల్‌ను తొలగించేలా చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని ఆదేశించింది.



## 'రంగా హత్య గురించి పవన్ వాస్తవాలు తెలుసుకోవాలి'

రాజమహేంద్రవరం: వైఎస్ జగన్ ప్రభుత్వం కాపులకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని వైఎస్సార్‌సీపీ కాపు నేతలు మరోసారి స్పష్టం చేశారు.ఎమ్మెల్యే టికెట్ల నుంచి నామినేటెడ్ పదవుల వరకూ కాపులకు సీఎం వైఎస్ జగన్ అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని వైఎస్సార్‌సీపీ కాపు నేతలు మీడియా ముఖంగా పేర్కొన్నారు. సీఎం వైఎస్ జగన్ నేతృత్వంలోని ప్రభుత్వం కాపులకు ఇస్తున్న ప్రాధాన్యత గురించి వైఎస్సార్‌సీపీ కాపు నేతలు రాజమహేంద్రవరంలో మీడియాతో మాట్లాడారు.దీనిలో భాగంగా తొలుత కాపునేత, మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ.. 'వైఎస్ జగన్ ప్రభుత్వం కాపులకు అధిక ప్రాధాన్యం ఇస్తోంది. ఎమ్మెల్యే టికెట్ల నుంచి నామినేటెడ్ పదవుల వరకూ వైఎస్ జగన్ అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. గత ప్రభుత్వాలు కాపులను ఓటు బ్యాంక్‌గానే చూశాయి. వైఎస్ జగన్ ప్రభుత్వం కాపులకు అధిక ప్రాధాన్యం ఇస్తోంది. కాపు సామాజిక వర్గానికి సీఎం జగన్ ప్రాధాన్యత ఇచ్చారు. సీఎం జగన్ కాపుల సంక్షేమానికి శ్రీకారం చుట్టారు. ఆర్థికంగా అభివృద్ధి చెందే విషయంలో కాపులకు అండగా నిలిచారు. కాపుల సమస్యలు ఉంటే సీఎం జగన్ దృష్టికి తీసుకెళతాం. ఇటీవల ఓ పార్టీ అధినేత మాట్లాడిన మాటలను ఖండిస్తున్నాం. త్వరలో విజయవాడలో కాపు సామాజిక వర్గానికి చెందిన ప్రజాప్రతినిధులతో విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తాం' అని అన్నారు.మంత్రి కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ..' పీఆర్‌పీకి ద్రోహం చేసినవారికి సమాధానం చెబుతానన్న పవన్ కల్యాణ్ ఇప్పుడు వాళ్లతోనే స్నేహం చేస్తున్నాడు. చంద్రబాబుకు దగ్గరై కాపు సామాజిక వర్గాన్ని కించపరుస్తున్నాడు. మీరు కూడా మూడు పెళ్లిళ్లు చేసుకోవాలన్న పవన్ వ్యాఖ్యలను ఖండిస్తున్నాం. విచక్షణ కోల్పోయి పవన్ కల్యాణ్ ఉన్మాదిలా మాట్లాడుతున్నాడు. పవన్ వ్యాఖ్యలు సభ్యసమాజం తలదించుకునేలా ఉన్నాయి' అని అన్నారు.'కాపులకు సీఎం జగన్ పెద్ద పీట వేశారు. గతంలో రిజర్వేషన్లు ఇస్తామని మోసం చేయడమే కాకుండా ముద్రగడ ఉద్యమాన్ని అణచివేసే ప్రయత్నం చేశారు. ఇటీవల కాపు ఎమ్మెల్యేలను పవన్ దూషించడాన్ని ఖండిస్తున్నాం. రాజకీయాల్లో ఉన్న వ్యక్తి దిగజారి మాట్లాడతారా?, రంగా మరణానికి పవన్ కల్యాణ్ కొత్త భాష్యం చెప్పారు. రంగా హత్యకు కారణమైన చంద్రబాబుతో పవన్ జట్టు కట్టారు. టీడీపీ హయాంలో కాపులను వేధిస్తే.. సీఎం జగన్ అన్ని రకాలుగా అండగా నిలిచారు. పవన్ ముసుగు తొలగింది.కాపు సోదరులు ఆ విషయం గుర్తించాలి' అని మంత్రి అంబటి రాంబాబు తెలిపారు.'ప్రాణహాని ఉందని వంగవీటి రంగా చెప్పినా అప్పటి టీడీపీ ప్రభుత్వం పట్టించుకోలేదు. రంగాను చంద్రబాబే హత్య చేయించారని హరిరామజోగయ్య తన పుస్తకంలో రాశారు' అని దాటిశెట్టి రాజా పేర్కొన్నారు. రంగా హత్యగురించి పవన్ కల్యాణ్ వాస్తవాలు తెలుసుకోవాలి. ఆరోజు ఏం జరిగిందో హోంమంత్రిగా ఉన్న హరిరామజోగయ్య చెప్పారు' అని మరో వైఎస్సార్‌సీపీ కాపు నేత కన్నబాబు స్పష్టం చేశారు.



## సర్దార్ కృషి చిరస్థాయిగా మిగిలిపోతుంది

### వెంకయ్య నాయుడు



విశాఖపట్నం జాతీయ సమైక్యత చాటి చెప్పడంలో సర్దార్ కృషి చిరస్థాయిగా మిగిలిపోతుందని భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. స్వాతంత్ర సమరయోధులు ఎంతమంది ఉన్నా.. సర్దార్ వల్లభాయ్ పటేల్ కు ఉండే గుర్తింపు వేరన్నారు. విశాఖ నగరంలోని ప్రభుత్వ అతిథి గృహం జంక్షన్ వద్ద ఉన్న సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించా రు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ ఉక్కుమనిషిగా సర్దార్ వల్లభాయ్ పటేల్ చూపిన సమర్థత పాఠ్యపుస్తకాల్లో కి రావాలనీ పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని, వేర్పాటువాదాన్ని తిప్పుకొట్టడంలో ప్రతి భారతీయుడు నడుము బిగించాలని పిలుపునిచ్చారు.

## కేంద్ర కమిటీ నివేదికను చంద్రబాబు విస్మరించారు: ధర్మాన

శ్రీకాకుళం జిల్లా: రాష్ట్ర విభజన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఒక కమిటీని నియమిస్తే చంద్రబాబు దానిని విస్మరించారని రెవిన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు మండిపడ్డారు.రాష్ట్రం విడిపోయిన తర్వాత మనకు మంచి రాజధాని అవసరం ఏర్పడిందని తెలిపారు. పదేళ్లు హైదరాబాద్‌లో ఉండొచ్చని విభజన చట్టంలో ఉన్నా చంద్రబాబు ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికి రెండేళ్లకే ఖాళీ చేశారన్నారు. ఈమేరకు మన రాజధాని, మన విశాఖ సదస్సులో మంత్రి ధర్మాన ప్రసంగించారు.'ఆంధ్రప్రదేశ్‌కి ఒకే రాజధాని పెట్టడం మంచిది కాదని కేంద్ర కమిటీ చెప్పింది. ఆంధ్ర రాజకీయ పరిస్థితులను బట్టి పరిపాలన వికేంద్రీకరణ చేయాలని గతంలోనే డిమాండ్ వచ్చింది. ఒరిస్సాలో.. కటక్‌లో హైకోర్ట్, భువనేశ్వర్‌లో పరిపాలన రాజధాని ఉంది. మిగతా రాష్ట్రాల్లో కూడా ఇదే తరహా వికేంద్రీకరణ జరుగుతోంది. అభివృద్ధి అసమానత ఉంటే రాష్ట్రంలో అస్థిరత ఏర్పడుతుంది. పాలన వికేంద్రీకరణతోనే అభివృద్ధి సాధ్యం. పాదయాత్ర ముసుగులో చంద్రబాబు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు. బాబు హయాంలో అమరావతి రాజధాని కోసం 3,500 రహస్య జీఓలు ఇచ్చారని' మంత్రి ధర్మాన ప్రసాదరావు వ్యాఖ్యానించారు.



## టెన్త్ ప్రశ్నాపత్రాల లీకేజ్ కేసు: మాజీ మంత్రి నారాయణ బెయిల్ రద్దు



చిత్తూరు: పదో తరగతి ప్రశ్నా పత్రాల లీకేజీ కేసులో మాజీ మంత్రి నారాయణకు చుక్కెదురయ్యింది. చిత్తూరు కోర్టు బెయిల్ రద్దు చేసింది.నవంబర్ 30లోగా పోలీసులకు లొంగిపోవాలని కోర్టు ఆదేశాలు జారీ చేసింది. బెయిల్ రద్దు చేయాలని చిత్తూరు వన్ టౌన్ పోలీసులు పిటిషన్ వేశారు. ఈ కేసులో మొత్తం 8 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. వీరిలో ఇద్దరు ప్రభుత్వ టీచర్లు, మిగిలిన వారు నారాయణకు చెందిన స్కూల్ సిబ్బంది ఉన్నారు.కాగా, నారాయణ విద్యా సంస్థలపై మొదటి నుంచి వివాదాలున్నాయి. విద్యార్థులపై అధిక ఒత్తిడి తెస్తారనే ఆరోపణలున్నాయి. తమ విద్యాసంస్థల్లో లక్షల మందిని జాయిన్ చేసుకుంటారు. కొంచెం బాగా చదివే వారిని ఎంచుకుంటారు. వారి కోసం పరీక్షల సమయంలో పేపర్ లీకేజీ చేయించి రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు తెప్పించి పబ్లిసిటీ చేయించుకోవడం పరిపాటిగా మారిందని అనేకమంది చెబుతున్న మాట.ఆ విద్యాసంస్థల్లో నిర్బంధ విద్యతో మానసిక ఒత్తిడికి లోనైన విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలున్నాయి. గత టీడీపీ హయాంలోనే పదుల సంఖ్యలో విద్యార్థులు బలవన్మరాణానికి పాల్పడ్డారు. మంత్రిగా ఉన్న నారాయణపై ఎలాంటి కేసుల్లేకుండా చేసుకోవడంపై గత ప్రభుత్వంపై ఆరోపణలొచ్చాయి.

## వికేంద్రీకరణకు మద్దతుగా చోడవరంలో 'విద్యార్థి గర్జన'

చోడవరం(అనకాపల్లి జిల్లా): మూడు రాజధానులు కావాలంటూ విద్యార్థులు గర్జించారు. వికేంద్రీకరణకు మద్దతుగా భేరి మోగించారు. తమ బంగారు భవిష్యత్ కోసం విశాఖలో పరిపాలన రాజధాని ఏర్పాటు చేయాలని విద్యార్థులంతా చోడవరం వేదికగా గళమెత్తారు.మూడు రాజధానుల సాధన పోరాట సమితి (జేఏసీ) ఆధ్వర్యంలో చోడవరంలో విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో జేఏసీ నేతలుత లజపతిరాయ్, దేవుడు, వేలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ, మూడు రాజధానులతో అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయన్నారు. టీడీపీ, తోక పార్టీలు పరిపాలన రాజధానిని అడ్డుకుంటున్నాయన్నారు. విశాఖ పరిపాలన రాజధాని అయితే ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయన్నారు.



# సంపాదకీయం

మంగళవారం 01-11-2022

## కామన్ సివిల్ కోడ్...వయా గుజరాత్

దేశంలో తమ అధికారం మరింత బలపడేందుకు బీజేపీ అనుసరిస్తున్న మార్గాలను విపక్షాలన్నీ దుమ్మెత్తిపోస్తున్నాయి. గుజరాత్ లో ఉమ్మడి పౌరస్మృతి ..యునిఫామ్ సివిల్ కోడ్‌ను అమలు చేసేందుకు కమిటీని ఏర్పాటు చేయనుంది. గుజరాత్ కేబినెట్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో ఉమ్మడి పౌరస్మృతి అవసరాన్ని పరిశీలించేందుకు రిటైర్డ్ సుప్రీంకోర్టు/హైకోర్టు న్యాయమూర్తి నేతృత్వంలో ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది.కమిటీ అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని యూసీసీపై ముసాయిదాను సిద్ధం చేస్తుందని తెలిపారు గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్. గతంలో ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల్లోనూ ఉమ్మడి పౌరస్మృతిని అమలు చేస్తామని బీజేపీ ప్రభుత్వాలు ప్రకటించాయి. ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి యూసీసీని అమలు చేసేందుకు నిపుణులతో కూడిన హైపవర్ కమిటీని ఏర్పాటు చేశారు. తాజాగా గుజరాత్ ప్రభుత్వం కూడా ఈవిషయంలో నిర్ణయం తీసుకుంది.గోవాలో ఇప్పటికే ఉమ్మడి పౌరస్మృతి అమల్లో ఉంది. పోర్చుగీస్ సివిల్ కోడ్, 1867ను గోవా అనుసరిస్తోంది. వివాహం, వారసత్వం, ఆస్తి హక్కులకు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా ఒకే చట్టం అమల్లో ఉంటుంది. హిందూ వివాహ చట్టం, 1955, హిందూ వారసత్వ చట్టం 1956 లేదా భారత వారసత్వ చట్టం 1925, షరియత్ చట్టం, 1937 వంటివి ఇక చెల్లుబాటులో ఉండవు. అయితే ఉమ్మడి పౌరస్మృతిని తీసుకొచ్చే అంశంపై భిన్నాభిప్రాయాలు వినిపిస్తున్నాయి. కొందరు నిపుణులు దీన్ని సమర్థిస్తుండగా.. మరికొందరు వ్యతిరేకిస్తున్నారు. కాగా, గుజరాత్ ప్రభుత్వం నిర్ణయాన్ని మజ్లిస్ ఎంపీ అసుదుద్దీన్ ఒవైసీ తప్పుపట్టారు. రాజ్యాంగం ఇచ్చిన ముస్లిం పర్సనల్ లా అమలు కాకుండా బీజేపీ కుట్ర చేసిందని ఒవైసీ ఆరోపించారు.హిందుత్వం, హిందూసంరక్షణ అంటూ దేశంలో అన్నివర్గాల రాజకీయ, మతపర విభేదాలు సృష్టిస్తున్నదని మండిపడు తు న్నాయి. సరిగ్గా ఎన్నికల సమ యంలోనే హిందుత్వం అంశం తెరమీదకు తెచ్చి గొడవలు సృష్టించడం తప్ప దేశాన్ని అభి వృద్ధి పథంలో నడిపేందుకు కించిత్ పనిచేయ డంలేదని విపక్షాలు భారీ ఆరోప ణలతో దాడిచేస్తున్నాయి. మరో వైపు దేశ పౌరులందరికీ ఒకే చట్టం అమలుకావాలన్న రాజ్యాంగంలోని ఆర్టికల్ 44 ప్రకారం యూనిఫాం సివిల్ కోడ్‌ను రూపొందించాలని, అలా చేయడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టంగా చెబుతున్నప్పటికీ, ఇది అన్ని వర్గాలతో సంప్రదింపులు జరిపి అందరి సమ్మతితో ఇది జరగాలని కేజ్రీవాల్ అభిప్రాయపడ్డారు. మధ్యప్రదేశ్, ఉత్తర్‌ప్రదేశ్‌లలో భాజపా అధికారంలో ఉన్నా ఇప్పటికీ ఆయా రాష్ట్రాల్లో ఇలాంటి కమిటీలు ఎందుకు వేయలేదని నిలదీశారు. ఒకవేళ ఉమ్మడి పౌరస్మృతిని అమలుచేయాలనుకుంటే దేశవ్యాప్తంగా చేయాలన్నారు. దీంట్లో భాజపా ఉద్దేశం చెడ్డది గనకే కమిటీలు వేసి వెనక్కిపోతోందని.. మరి, దేశవ్యాప్తంగా దీన్ని ఎందుకు అమలుచేయడంలేదు? లోక్‌సభ ఎన్నికల కోసం వేచి చూస్తున్నారా? అని కేజ్రీవాల్ ప్రశ్నించారు. హిందుత్వ ఎజెండాను ముందుకు తీసుకు వెళ్లి రాబోయే గుజరాత్ ఎన్ని కల్లో ఓట్ల లబ్ది పొందేందుకే ఉమ్మడి పౌరస్మృతి అంశాన్ని బీజేపీ లేవనెత్తిందని ఏఐఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. గుజరాత్‌లోని బనస్‌కాంత జిల్లా వడ్గాంలో జరిగిన ఎన్నికల ర్యాలీలో ఆయన మాట్లాడు తూ, యూనిఫాం సివిల్ కోడ్ అనేది కేంద్ర పరిధిలోదని, రాష్ట్రాల పరిధిలోనిది కాదని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వం లోని కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు చెప్పిందని అన్నారు. హిందుత్వ ఎజెండాను ముందుకు తీసుకువెళ్లి రాబోయే గుజరాత్ ఎన్నికల్లో ఓట్ల లబ్ది పొందేందుకే ఉమ్మడి పౌరస్మృతి అంశా న్ని బీజేపీ లేవనెత్తిందని ఏఐఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. గుజరాత్‌లోని బనస్‌కాంత జిల్లా వడ్గాంలో జరి గిన ఎన్నికల ర్యాలీలో ఆయన మాట్లాడుతూ, యూనిఫాం సివిల్ కోడ్ అనేది కేంద్ర పరిధిలోదని, రాష్ట్రాల పరిధిలోనిది కాదని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు చెప్పిందని అన్నారు. యూనిఫాం సివిల్ కోడ్ స్వచ్ఛందంగా ఉండాలని, తప్పనిసరి కాదని బాబా సాహెబ్ అంబేద్కర్ చెప్పింది నిజం కాదా? బీజేపీ మాత్రం హిందుత్వ ఎజెండా ను ముందుకు తీసుకు వెళ్లేందుకు, ఓట్లను రాబట్టుకునేందుకు ఎన్నికల ముందు ఈ అంశాన్ని లేవనెత్తడం ఒక అలవాటుగా మార్చుకుందని ఆయన విమర్శించారు. రాజ్యాంగంలోని 25,26,14,20 ఆర్టికల్స్ ద్వారా ఇది సాధ్యమైంది. యూసీసీ అమలు ద్వారా మైనారిటీ హక్కులను పరిరక్షించే ఆర్టికల్ 29కి వ్యతిరేకంగా ఎవరైనా చట్టం చేస్తారా? అని ఒవైసీ ప్రశ్నించారు.హిందూ అన్‌డివైడెడ్ ఫ్యామిలీ కింద ఆదాయం పన్ను రిబేట్ ప్రయోజనాల నుంచి ముస్లింలు, క్రైస్తవులను ఎందుకు మినహాయించారో చెప్పాలన్నారు. ఇది సమానత్వ హక్కుకు వ్యతిరేకం కాదా అని ప్రశ్నించారు. ఉమ్మడి పౌరస్మృతి అమలుకు సంబంధించి అన్ని కోణాల నుంచి మదింపు చేసేందుకు రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తితో ఒక కమిటీని ఏర్పాటు చేస్తున్నట్టు గుజరాత్‌లోని బీజేపీ ప్రభుత్వం శనివారంనాడు ప్రకటించిన నేపథ్యంలో ఒవైసీ తాజా వ్యాఖ్యలు చేశారు.

## ఆరు నెలల్లోనే 49వేల కోట్లకుపైగా అప్పు

విజయవాడ, అక్టోబరు 31, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆర్థిక నిర్వహణ మొదటి నుంచి వివాదాస్పదమే. లెక్కలు సరిగ్గా చెప్పడం లేదని కాగ్ నుంచి అదే పనిగా ప్రభుత్వానికి లేఖలు వస్తూంటాయి. కానీ ప్రభుత్వం పెద్దగా స్పందించదు. పెద్ద ఎత్తున నిధుల గోల్‌మాల్ జరిగిందని విపక్షాలు ఆరోపిస్తూంటాయి. అయితే ఎలాంటి అవకతవకలు జరగలేదని ప్రభుత్వం చెబుతూ ఉంటుంది. ఇన్ని వాదోపవాదాల మధ్య కాగ్ నివేదికల్లో కొన్ని గణాంకాలు మాత్రం ఆశ్చర్య పరుస్తూ ఉంటాయి. తాజాగా ఆరు నెలల వరకూ ఏపీ ప్రభుత్వం ఇచ్చిన లెక్కల ప్రకారం కాగ్ రిపోర్టు విడుదల చేసింది. ఇందులో ఆరు నెలల్లోనే 49వేల కోట్లకుపైగా అప్పు చేశారు. బడ్జెట్‌లో ఏడాది మొత్తం చేస్తామని వేసిన అంచనా రూ. 48 వేల కోట్లే.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ ఆర్థిక సంవత్సంలో రూ. 48724 కోట్ల అప్పు చేస్తామని బడ్జెట్ లో చెప్పింది. ఈ అప్పుల అంచనా సాధారణంగా చాలా ఎక్కువ. అయినప్పటికీ ఆరు నెలల్లోనే అంతకంటే ఎక్కువే అప్పు చేసింది ఏపీ ప్రభుత్వం. సెప్టెంబర్ వరకూ రూ. 49263 కోట్లను అప్పు తెచ్చినట్లుగా కాగ్ నివేదిక వెల్లడించింది. అయితే రహస్య అప్పులు తీసుకున్నారని కాగ్‌కు లెక్కలు చెప్పని అప్పులు మరో ఐదారు వేల కోట్లు ఉంటాయని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఆ అప్పుల గురించి లేకపోయినా... ఆరు నెలల్లో.. ఏడాది మొత్తం చేయాల్సిన అప్పు చేసేశారు. ఇక ముందు ఏం చేస్తారనేది సస్పెన్స్‌గా మారింది. లోటు కూడా ఏడాది మొత్తం మీద 27 వేల కోట్ల వరకూ ఉంటుందని అంచనా వేశారు. కానీ ఆరు నెలలకే ఆ లోటు దాదాపుగా రూ. 41వేల కోట్లకు చేరిపోయింది. ఇది ఖచ్చితంగా అత్యంత క్లిష్ట పరిస్థితి అని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ఆగస్టు వరకు తేల్చిన లెక్కల మేరకు ఏకంగా రూ.62,568 కోట్లు బడ్జెట్ ఆమోదం లేకుండా ఖర్చు చేసినట్లు వెల్లడయినట్లుగా ఆర్థిక శాఖ వర్గాలు చెబుతున్నాయి. ఈ వ్యయంలో చేసిన అప్పులు తీర్చేందుకే సింహభాగం వెచ్చించినట్లు తెలుస్తోంది. అత్యవసర పరిస్థితుల్లో రిజర్వ్‌బ్యాంకు నుంచి చేబదులుగా తీసుకునే వేస్ అండ్ మీన్స్ రుణాన్ని చెల్లించేందుకే ఐదు నెలల్లో ఏకంగా రూ.55,303 కోట్లు ఖర్చు చేయాల్సి వచ్చింది. ఈ చెల్లింపులు మొత్తం ద్రవ్య నిర్వహణ పేరిట ఆర్థికశాఖకు కేటాయించిన నిధుల నుంచే ఖర్చు చేసినట్లు తేలింది. ఇవి కాకుండా ఓవర్‌డ్రాఫ్ట్ చెల్లింపులకు కూడా మరింత వ్యయం చేయాల్సి వచ్చిందని చెబుతున్నారు. తీసుకున్న రుణాలను తిరిగి చెల్లించేందుకు చేసే వ్యయం కూడా భారీగానే ఉన్నట్లు తేలింది. ఒక్క ఆగస్టులోనే గతంలో తీసుకున్న బహిరంగ మార్కెట్ రుణాల వాయిదాల కోసం రూ.875 కోట్లు చెల్లించినట్లు తెలుస్తోంది. ఆగస్టులో కూడా బడ్జెట్‌లో కేటాయించిన నిధుల్లో ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేకపోయారు. రూ.37 వేల కోట్లకుపైగా నిధులు ఆగస్టు వరకు ఖర్చు చేయాల్సి ఉన్నప్పటికీ, అందులో ఒక్క రూపాయి కూడా ఖర్చు జరగలేదని కాగ్ పేర్కొంది. అలాగే మరికొన్ని పద్దుల్లో బడ్జెట్ ఆమోదానికి భిన్నంగా రూ.1,414 కోట్లు తక్కువగా ఖర్చు చేసినట్లు తేలింది. ఆర్థిక నిర్వహణ మార్గదర్శకాల్లో అనేక అంశాలను ఆర్థికశాఖ పట్టించుకోవడం లేదని కాగ్ ఆక్షేపించింది. ప్రధానంగా బడ్జెట్, వ్యయం, ఇతర అంశాలకు సంబంధించి ఐదు మార్గదర్శకాలను అధికారులు అమలు చేయడం లేదని, వీటిపై పదేపదే తాము చేస్తున్న సూచనలు వ్యర్థమవుతున్నాయని కాగ్ పదే పదే చెబుతోంది. పరిమితికి మించిపోయినప్పటికీ ఏపీ ప్రభుత్వానికి అప్పులు తీసుకోవడానికి అవకాశం లభిస్తోంది. ఆర్బీ వద్ద బాండ్లు వేలం వేసి మరో రూ. 1413 కోట్లు అనుమతి ఇచ్చింది. దీంతో ప్రభుత్వం ఇండెంట్ పెట్టింది. ఆ అప్పు తీసుకుని .. ఉద్యోగులకు జీతాలు ఇచ్చే అవకాశం ఉంది. కేంద్రం కనికరించకపోతే ఈ నెల ఉద్యోగులకు జీతాలు కష్టమవుతాయన్న అంచనా ఉంది.

## నెల్లూరులో ఆగని కుళ్లిన మాంసం దందా



నెల్లూరు, అక్టోబరు 31,బిర్యానీ పేరు చెప్పగానే నోట్లో నీళ్లూరుతాయ్. కానీ నెల్లూరు వాసులు మాత్రం బిర్యానీ పేరు చెబితే హడలిపోతున్నారు. ఎందుకంటే అక్కడ బిర్యానీని స్పెషల్ గా కుళ్లిన చికెన్ తో తయారుచేస్తున్నారు. కుళ్లిపోయిన చికెన్ ను నెల్లూరులోని హోటళ్లకు సరఫరా చేసేందుకు కొంతమంది రెడీ చేస్తున్నారు. సడన్ గా అధికారులు ఎంట్రీ ఇవ్వడంతో అసలు విషయం బయటపడింది. నగరంలోని చికెన్ స్టాల్స్, హోటల్స్, రెస్టారెంట్‌లకు విక్రయిస్తుంటారు. కేవలం రూ.30 నుంచి రూ.40లకే అక్కడ దొరికే లివర్, కందనకాయలు తీసుకొచ్చి చికెన్ ధరలకు విక్రయిస్తున్నారు. ఈ తంతు గత కొన్నేళ్లుగా జరుగుతోంది. గతంలో ఇప్పటి మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ వెంకటరమణ ఆధ్వర్యంలో పలు దుకాణాలపై దాడులు చేసి గుర్తించిన విషయం తెలిసిందే. తిరిగి వెంకటరమణ బాధ్యతలు తీసుకున్న తర్వాత ఆ ముఠా ఆగడాలకు మరోసారి అడ్డుకట్టవేశారు. తమిళనాడు రాష్ట్రం నుంచి ప్రతి వారం భారీగా నిల్వ చికెన్, లివర్, కందనకాయల మాంసాన్ని రూ.40లకే కొనుగోలు చేసి ట్రక్కుల ద్వారా నెల్లూరుకు తరలిస్తున్నారు. ఈ ముఠా సభ్యులు తమ ఇళ్లలో నిల్వ చేసి చికెన్ స్టాల్స్, హోటల్స్, రెస్టారెంట్‌లకు రూ.100లకు విక్రయిస్తున్నారు. తమిళనాడులో లివర్, కందనకాయలు తినడం వల్ల అనారోగ్యాలు వస్తాయని వాటిని కొనుగోలు చేయరు. ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం చికెన్ ధరతో సమానంగా లివర్, కందనకాయలను విక్రయిస్తుంటారు. తమిళనాడులో నిల్వ ఆహారాన్ని నెల్లూరుకు గుట్టుచప్పుడు కాకుండా వివిధ వాహనాల్లో దిగుమతి చేసుకుంటున్నారు. నెల్లూరుతో పాటు ఒంగోలు, గుంటూరు, విజయవాడ ప్రాంతాలకు సైతం ఈ మాంసం తరలివెళుతుంది.హెల్త్ ఆఫీసర్ వెంకట రమణ ఆధ్వర్యంలో ఈ దాడులు జరిగాయి. ఏకంగా 400 కేజీల కుళ్లిన చికెన్ ని అధికారులు పట్టుకున్నారు. ఏదైనా వ్యాధితో కోళ్లు చనిపోయినా, లేదా నిల్వ ఉన్న చికెన్ అమ్ముడుపోకపోయినా దాన్ని చెన్నై నుంచి తక్కువరేటుకి నెల్లూరుకి చెందిన ఆరిఫ్ తెప్పించుకుంటాడు. ప్రతి రోజూ ఇలా కుళ్లిన చికెన్ ని తీసుకొచ్చి పేరున్న హోటళ్లకు తక్కువ రేటుకి సరఫరా చేస్తుంటాడు ఆరిఫ్. వేడి వేడిగా వడ్డిస్తే ఎవరైనా లొట్టలేసుకుంటూ తినాల్సిందే. అందుకే అది కుళ్లిందా లేదా అని చూసుకోకుండా తినేస్తుంటారు చాలామంది. ఇదే అదనుగా ఇలాంటి కుళ్లిన చికెన్ మాఫియా నెల్లూరులో చెలరేగిపోతోంది. ఇలా కుళ్లిన చికెన్ ని చాలాసార్లు అధికారులు పట్టుకున్నారు. కానీ ఇప్పుడు మరోసారి ఇలా పెద్ద మొత్తంలో కుళ్లిన చికెన్ బయటపడటంతో స్థానికులు షాకయ్యారు. హోటళ్లకు వెళ్లి ఇలాంటి చికెన్ తింటున్నామా అంటూ భయపడుతున్నారు. మున్సిపల్ హెల్త్ ఆఫీసర్‌గా వెంకటరమణ గతంలో విధులు నిర్వహించిన సమయంలో నగరంలో అనేక ప్రాంతాల్లో దాడులు చేశారు. బోడిగాడితోట వద్ద కుళ్లిన మాంసం నిల్వలపై, చికెన్ స్టాల్స్, హోటల్స్, రెస్టారెంట్‌లు, బేకరీలపై వరుస దాడులతో విక్రయదారుల్లో భయాందోళన నెలకొంది. ఆ తర్వాత ఆయన మరో విభాగానికి బదిలీ కావడంతో కొంత కాలం ఈ ముఠా ఆగడాలు మళ్లీ చెలరేగాయి. తిరిగి ఎంహెచ్‌ఓగా వెంకటరమణ బాధ్యతలు తీసుకోవడంతో ఈ ముఠా ఆగడాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. మళ్లీ విస్తృత స్థాయిలో దాడులు చేస్తే ఇలాంటి నిల్వ మాంసం విక్రయాలు గుట్టురట్టు అయ్యే అవకాశం ఉంది. నగరంలోని మైపాడుగేటు వేణుగోపాల్‌నగర్‌లో ఉన్న ఓ చికెన్ స్టాల్‌లో గుట్టుచప్పుడు కాకుండా 27వ తేదీ నాటి నిల్వ ఉంచిన చికెన్ లివర్, కందనకాయలను ఆరిఫ్ అనే వ్యక్తి ఓ ఐస్‌క్రీమ్ వాహనం నుంచి దిగుమతి చేసుకుంటుండగా మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ వెంటకరమణ తన బృందంతో ఆకస్మిక దాడులు చేశారు. 400 కేజీల చెడిపోయిన మాంసాన్ని గుర్తించారు. దీంతో ఫినాయిల్ పోసి నిర్వీర్యం చేశారు. మాంసాన్ని చెత్త వాహనాల్లో డంపింగ్ యార్డ్‌కు తరలించారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.ప్రజలు నాణ్యమైన ఆహారం కొనుగోలు చేసేందుకు వస్తారని, ఇలా చెడిపోయిన ఆహారాన్ని విక్రయించడం ద్వారా నమ్మకాన్ని కోల్పోతారన్నారు. ప్రజలకు అనారోగ్య కలిగించే ఆహారాన్ని ఎవరైనా విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చికెన్ స్టాల్‌కు నోటీసులు జారీ చేసి, రూ.25 వేలు జరిమానా విధించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పెంచలయ్య మాట్లాడుతూ 27వ తేదీనాటి మాంసాన్ని నెల్లూరుకు తరలించి దిగుమతి చేయడాన్ని వెంకటరమణ బృందం దాడులు చేసి పట్టుకున్నారని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన ఆహారా న్ని మాత్రమే విక్రయించాలన్నారు.

### ఆందోళనలు చేస్తే... అరెస్టులేనా...

## ఏం జరుగుతోంది......

విశాఖపట్టణం, అక్టోబరు 31, ప్రజాస్వామ్యంలో అధికారం పొందిన పార్టీ నిర్ణయాలు తీసుకుంటుంది. ఆ నిర్ణయాలు ప్రజా వ్యతిరేకతమైతే ప్రతిపక్షాలు పోరాడతాయి. ఇది డెమెక్రసీ. కానీ ప్రతిపక్షాలు పోరాడకుండా .. ప్రజాస్వామ్య నిరసనలను కూడా పోలీసుల సాయంతో అడ్డుకోవడం ఇప్పుడు కామన్ అయిపోతోంది. విపక్ష పార్టీలు రాజకీయ కార్యకలాపాలు చేపట్టకూడదన్నట్లుగా రాజకీయాలు మారిపోతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో ఇదే పరిస్థితి కనిపిస్తోంది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవలి కాలంలో ఈ పరిస్థితి మరీ ఎక్కువగా ఉంది. అధికార పార్టీగా ఉన్న వైఎస్‌ఆర్‌సీపీ నిరసనలు.. గర్జనలకు పిలుపునిస్తే ఏ సమస్యా ఉండటం లేదు. వాటి వల్ల సమస్యలొచ్చినా పోలీసులు చూసుకుంటున్నారు. కానీ విపక్ష పార్టీలు ప్రజా వ్యతిరేకత నిర్ణయాలపై రోడ్డెక్కుతామంటే మాత్రం ఎక్కడికక్కడ అడ్డుకుంటున్నారు. దీంతో ఏపీలో రాజ్యాంగం అమలు కావడం లేదని.. ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందని విపక్షాలు తీవ్రమైన ఆరోపణలు చేస్తున్నాయి. రుషికొండ విషయంలో ప్రభుత్వం అన్ని రకాల నిబంధనలు ఉల్లంఘించి మరీ విధ్వంసం చేస్తోందని. ఈ విషయాన్ని ప్రజల ముందు ఉంచుతామని తెలుగుదేశం పార్టీ నేతలు ఆందోళనలకు పిలుపునిచ్చారు. కానీ పోలీసులు అనుమతి ఇవ్వలేదు. పోలీస్ యాక్ట్ అమల్లో ఉందని చెప్పి వారికి అనుమతి నిరాకరించారు. కానీ అదే పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నప్పుడు వైఎస్‌ఆర్‌సీపీ నేతలు విశాఖ గర్జన నిర్వహించారు. దానికి పోలీసులు అనుమతి ఇచ్చారో.. లేదో అసలు వైఎస్‌ఆర్‌సీపీ నేతలు అడిగారో లేదో కానీ పోలీసులు మాత్రం పెద్ద ఎత్తున సహకరించారు. అదే రోజున పవన్ కల్యాణ్ విశాఖకు వస్తే అభిమానులు ఘన స్వాగతం చెబితే.. ర్యాలీ నిర్వహించాలని కేసులు పెట్టారు. పవన్‌ను జనసేన పార్టీ నిర్వహించాలనుకున్న జనవాణిలో పాల్గొననీయకుండా వెనక్కి పంపేశారు. ఇప్పుడు తెలుగుదేశం వంతు. అధికార పార్టీ నేతలు తమ రాజకీయాలు.. ప్రతిపక్షానికి వ్యతిరేకంగా ఏ ఆటంకాలు లేకుండా చేసుకుంటున్నారు. కానీ ప్రభుత్వంపై పోరాడాల్సిన ప్రతిపక్షానికి మాత్రం ఆటంకాలు సృష్టిస్తున్నారు. దీంతో ప్రతిపక్షం గొంతు నొక్కేస్తున్నట్లవుతోందన్న అభిప్రాయం వినిపిస్తోంది. ప్రతిపక్ష పార్టీలుగా ఉన్న వి ప్రభుత్వం పై పోరాడి ప్రజల మెప్పును సంపాదించి అధికారం పొందాలనుకుంటాయి. అది వారి రాజ్యాంగ విధి. అయితే అధికార పార్టీ వారిని నియంత్రించాలనుకోవడం అదీ కూడా పోలీసు వ్యవస్థను ఉపయోగించి మరీ .. బలవంతంగా వారి వారి రాజకీయ కార్యక్రమాలు చేసుకోనివ్వకుండా చేయడం మాత్రం ఖచ్చితంగా ప్రజాస్వామ్య ఉల్లంఘనేనని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. రుషికొండ ఏమైనా నిషేధిత ప్రాంతమా..? అక్కడికి వెళ్తే ప్రభుత్వానికి వచ్చే నష్టమేంటని విపక్ష నేతలు ప్రశ్నిస్తున్నారు. అక్కడ నిబంధనలకు విరుద్ధంగా చేస్తున్న విధ్వంసం ప్రజల ముందు ఉంచుతామనే అడ్డుకుంటున్నారని వారంటున్నారు. వైఎస్‌ఆర్‌సీపీ ప్రభుత్వం ఏర్పడిన కొత్తలో చంద్రబాబు పల్నాడు పర్యటనను అడ్డుకున్నారు. విశాఖ, తిరుపతి విమానాశ్రయాల నుంచి వెనక్కి పంపారు. పవన్ కల్యాణ్‌ను విశాఖ నుంచి వెనక్కి పంపారు. ఇక తెలుగుదేశం పార్టీ నేతలు ఏ ప్రజా సమస్యపైనైనా పోరాడితే వెంటనే పోలీసులు హౌస్ అరస్ట్ చేస్తున్నారు. పోలీసు వ్యవస్థ మొత్తాన్ని విపక్షాన్ని కంట్రోల్‌లో ఉంచడానికే పని చేయిస్తున్నారని ఈ కారణంగానే విపక్షాలు విమర్శిస్తున్నాయి. గతంలో ఉన్న ప్రభుత్వాలు .. ప్రతిపక్షాల రాజకీయ కార్యక్రమాలను అడ్డుకునే ప్రయత్నం ఏ మాత్రం చేయలేదని గుర్తు చేస్తున్నాయి. ఇలా చేయడం వల్ల .. నిర్బంధాలపై ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతుందని గుర్తుంచుకోవాలని అంటున్నారు. ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో తెలుగుదేశం పార్టీ యువనేత లోకేష్ పాదయాత్ర చేయాలని నిర్ణయించుకున్నారు.

## చిన్నారిని 50 వేలకు అమ్మకం

విజయవాడ, అక్టోబరు 31, కన్నబిడ్డను తల్లే విక్రయించిన ఉదంతం ఆంధ్రప్రదేశ్‌లోని బెజవాడలో కలకలం రేపింది. జన్మనిచ్చిన కొద్దిరోజులకే మాతృత్వాన్ని మరచిన తల్లి వ్యవహారాన్ని ఆశ, అంగన్వాడీ వర్కర్లు బట్టబయలు చేశారు. విజయవాడ నగరంలోని భానునగర్‌కు చెందిన కల్యాణి యాచక వృత్తిలో జీవిస్తోంది. ఆమెకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఒకరిని తన వద్ద పెట్టుకుని, మిగిలిన ఇద్దరిని తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో ఉంటున్న బంధువులకు ఇచ్చేసింది. కొద్దినెలల క్రితం కల్యాణి మళ్లీ గర్భం దాల్చింది. ఈ సమయంలో భానునగర్‌లో ఉండే అంగన్వాడీ కేంద్రానికి వెళ్లి పోషకాహారాన్ని తీసుకునేది.ఈ క్రమంలోనే ఈ నెల 23న విజయవాడ పాత ప్రభుత్వాసుపత్రిలో కల్యాణి మగ బిడ్డకు జన్మనిచ్చింది. అయితే వైద్యులు డిశ్చార్జి చేయకుముందే, ఆసుపత్రిలో సిబ్బందికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఆమె ఇంటికి వెళ్లిపోయింది. తర్వాత కొన్ని రోజులకు తెలిసినవారి ద్వారా బేరం కుదుర్చుకుని ప్రకాశం జిల్లా కనిగిరికి చెందిన ఓ కుటుంబానికి రూ.50 వేలకు శిశువును విక్రయించింది. కల్యాణి కనిపించడంతో అంగన్ వాడీ కార్యకర్త ఆమెను ఆరా తీసింది. ఎన్నో నెల అని అడగడంతో పొంతన లేని సమాధానం చెప్పింది. రికార్డులను పరిశీలించగా ఆమెకు ఇప్పటికే డెలివరీ అయిపోయి ఉంటుందని అంగన్వాడీ కార్యకర్త గుర్తించింది. కల్యాణి సమాధానంతో ఆమెకు అనుమానం వచ్చింది.అనంతరం అంగన్వాడీ, ఆశ కార్యకర్త కలిసి ఆరా తీయగా ఆసుపత్రి నుంచి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా కల్యాణి వచ్చేసిందని తెలిసింది. పుట్టిన బిడ్డని ఏం చేశావని ప్రశ్నించినా సమాధానమివ్వక పోవడంతో వారు గుణదల పోలీసులకు సమాచారం ఇచ్చారు.టాస్క్‌ఫోర్స్ ఏసీపీ వీఎస్ఎన్ వర్మ, గుణదల ఇన్స్పెక్టర్ కృష్ణ మోహన్ ఘటనా స్థలానికి వెళ్లి.. ఆమెను విచా రించగా బిడ్డను కనిగిరిలోని ఓ కుటుంబానికి 50 వేలకు విక్రయించినట్టుగా అంగీకరించింది. పోషించే స్థోమత లేకపోవడంతో ఈవిధంగా చేశారని ఒప్పుకుంది. దీనిపై గుణదల పోలీసులు కేసు నమోదు చేసి.. శిశువులను విక్రయించే ముఠాకు చెందిన ఆరుగురు నిందితులను కటకటాల్లోకి నెట్టారు.అయితే.. ముఠా సభ్యులు ఇప్పటివరకు నలుగురు శిశువులను విక్రయించినట్లు అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ కేసు దర్యాప్తు కోసం.. ఒంగోలు, రాజమహేంద్రవరం ప్రాంతాలకు సిబ్బందిని పంపించినట్లు అధికారులు తెలిపారు.

## తలనొప్పిగా పరిశీలకుల వ్యవహారం

విజయవాడ, అక్టోబరు 31, వైసీపీ నియోజకవర్గాల వారీగా పరిశీలకుల జాబితా రెడీ అయ్యింది. స్థానికంగా ఉన్న శాసన సభ్యులు, ఇంఛార్జ్‌తో పాటుగా మరో పరిశీలకుడిని నియమించాలని ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. తాడికొండ నియోజకవర్గం నుంచి మొదలయిన పరిశీలకుల నియామకం, ఇప్పుడు ఏపీలోని 175నియోజకవర్గాలకు పూర్తి చేశారు. పరిశీలకుల జాబితాను రెడీ చేసి, జగన్ ముందు తుది ఆమోదానికి ఉంచినట్లుగా పార్టీ వర్గాలు చెబుతున్నాయి.ఏపీలో వైసీపీ పార్టీ బలంగా ఉంది. అధికారంలో ఉండటంతో పార్టీకి ఎదురు ఉండే అవకాశం లేదు. దీంతో ఏదైనా సాధ్యం చేసుకునే అవకాశాలు ఉన్నప్పటికీ, ప్రతిపక్షానికి అవకాశాలు ఇవ్వకుండా పార్టీని, ప్రభుత్వాన్ని పూర్తిగా ముందుకు నడిపించి, తిరిగి 2024లో విజయం సాధించేందుకు అన్ని వైపులా అవకాశాలను అందిపుచ్చుకునేందుకు వైసీపీ ప్రయత్నాలు ముమ్మరం చేసింది. అందులో భాగంగానే ఇప్పుడు నియోజకవర్గాల వారీగా పరిశీలకులను కూడా నియమించారు. దీని వలన ఇప్పుడున్న శాసన సభ్యుడు, లేదా ఇంఛార్జ్ పై మరింతగా భాద్యత పెరుగుతుందన్నది జగన్ ఆలోచన అంటున్నారు వైసీపీ నేతలు. పరిశీలకులుగా మరో వ్యక్తి నియోజకవర్గంలో పని చేస్తున్నారంటే, స్థానికంగా ఉన్న ఎమ్మెల్యే, ఇంఛార్జ్ పై ఉంటుంది, కాబట్టి మెరుగయిన ఫలితాలు సాధించేందుకు వీలుటుందని చెబుతున్నారు. అదే సమయంలో నియోజకవర్గంలో ఉన్న ఎమ్మెల్యే, లేక ఇంఛార్జ్ కాస్త ఎమరుపాటుగా ఉన్నా, అక్కడ ఉన్న పరిశీలకులు వారిని అలర్ట్ చేసేందుకు వీలుంటుందని వైసీపీ అధినేత జగన్ భావిస్తున్నారు. అయితే ఇక్కడ ప్రధానంగా కావాల్సింది స్థానిక ఎమ్మెల్యే, పరిశీలకుల మధ్య మంచి అవగాహనా ఉండాలి. అయితే ఈ విషయంలోనే కొంత అభిప్రాయభేదాలు తలెత్తుతాయి. అయితే ఇదంతా తాత్కాలికమని, నిదానంగా అన్ని సర్దుకుంటాయని పార్టీ పెద్దలు అనుకుంటున్నారు.వాస్తవానికి ఇప్పటివరకు నియోజకవర్గంలో పార్టీకి ఎమ్మెల్యేనే కింగ్ మేకర్.. అధికార పార్టీ ఎమ్మెల్యే లేదా ఇంఛార్జ్ గా ఉన్న వ్యక్తే నియోజకవర్గంలో పూర్తిగా చక్రం తిప్పుతారు. కానీ ఇప్పుడు ఎమ్మెల్యేతో పాటుగా పరిశీలకుడిగా మరో పోస్ట్ క్రియేట్ చేసి, పార్టీ తరఫున వారిని నియమించటం ఇప్పుడు వైసీపీ అమలు చేస్తున్న నూతన విధానం. వాస్తవానికి పరిశీలకుల నియామకం అనేది తొలిసారి తాడికొండ నియోజకవర్గం లో జరిగింది. ఏపీలోని తాడికొండ నియోజకవర్గం అమరావతి రాజధాని ప్రాంతంలో ఉంది. ఇక్కడ వైసీపీ ఎమ్మెల్యేగా ఉన్న ఉండవల్లి శ్రీదేవిపై పార్టీ వర్గాల నుంచి అందిన ఫిర్యాదులు నేపథ్యంలో ఎమ్మెల్సీగా ఉన్న డొక్కా మాణిక్య వరప్రసాద్ ను పార్టీ అధినేత జగన్ ఆదేశాల మేరకు తాడికొండ నియోజకవర్గానికి పరిశీలకుడిగా నియమించారు. ఈ వ్యవహరం పార్టీలో తీవ్ర వివాదానికి కారణం అయ్యింది. ఇప్పటికీ ఈ వ్యవహరం తాడికొండ నియోజకవర్గంలో నివురుగప్పిన నిప్పులానే కొనసాగుతుంది. ఎమ్మెల్యే శ్రీదేవి, డొక్కా మాణిక్య వరప్రసాద్ వర్గాల మధ్య వివాదం జరుగుతుంది. అక్కడక్కడ ఇరువర్గాలు ఎదురుపడినప్పుడల్లా గొడవలు కూడా జరుగుతూనే ఉన్నాయి. దీనిపై పార్టీ అధిష్టానం ఎమ్మెల్యే శ్రీదేవికి నచ్చచెప్పేందుకు ప్రయత్నించినప్పటికి ఫలితం లేకపోయింది. దీంతో కాలమే సమాధానం ఇస్తుందనే ధోరణిలో వైసీపీ అగ్రనేతలు కూడా ప్రేక్షకపాత్రకు పరిమితం అయ్యారు. దీంతో ఇదే సమయంలో అన్ని నియోజకవర్గాలకు కూడా పరిశీలకులను నియమించాలని జగన్ ఆదేశాలు జారీ చేశారు. దీని పై పీకే నివేదికను తీసుకున్న తరువాత పరిశీలకుల నియామకంలో వేగాన్ని పెంచిన వైసీపీ నేతలు, తుది జాబితాను రెడీ చేసి జగన్ ముందు ఉంచారు. ఆయన ఆమోదం తరువాత అధికారికంగా ప్రకటించనున్నారు.పరిశీలకుల నియామకంలో పార్టీలోని కీలక నేతలకు ఊరట లభించిందనే చెప్పాలి. వాస్తవానికి పరిశీలకుల నియామకాన్ని పార్టీలోని సీనియర్ నాయకులు అంతగా పట్టించుకోలేదు. జగన్ నిర్ణయం కావటంతో ఎమ్మెల్యేలు ఎప్పుడో ఒకే చెప్పారు. పార్టీకి విధేయులుగా ఉంటున్న వారు, పార్టీ జిల్లా అద్యక్షులుగా ఉన్న నియోజకవర్గాలకు, మాజీ మంత్రులు, అగ్రనేతలకు చెందిన నియోజకవర్గాలకు పరిశీలకులుగా నియామకం అయిన వ్యక్తులను బట్టి చూస్తే ఇది అర్థం అవుతుందని పార్టీలోనే చర్చ నడుస్తుంది. ఆయా నియోజకవర్గాలకు బాధ్యులుగా ఉన్నవారు సిఫార్సు చేసిన వారిని పరిశీలకులుగా నియమించారని ప్రచారం జరుగుతోంది.

## అమల్లోకి రానున్న కొత్త స్లాట్స్

తిరుమల, అక్టోబరు 31,తిరుమల ఉచిత టైం స్లాటెడ్ సర్వదర్శన టోకెన్లను నవంబర్ 1వ తేదీ నుంచి జారీ చేయనున్నట్లు ధర్మారెడ్డి ప్రకటించారు. తిరుపతిలోని భూదేవి కాంప్లెక్స్, శ్రీనివాసం, గోవిందరాజ స్వామి సత్రాల వద్ద టైం స్లాట్ సర్వదర్శనం టోకెన్స్ జారీ చేయనున్నామన్నారు. శని, ఆది, సోమ, బుధవారాల్లో రోజుకి 20 నుంచి 25 వేల టిక్కెట్లను జారీ చేయాలని నిర్ణయం తీసుకున్నామని తెలియజేశారు. ఏరోజు టైం స్లాట్ టిక్కెట్లను ఆ రోజే జారీ చేస్తామని స్పష్టం చేశారు. మంగళ, గురు, శుక్రవారాలలో 15 వేల టోకెన్లు జారీ చేయనున్నట్లు చెప్పారు. మంగళవారం శ్రీవారి ఆలయంలో అష్టదళపాద పద్మారాధన ఉంటుందని, గురువారం శుద్ధి, శుక్రవారం అభిషేకాలకు అధిక సమయం కేటాయిస్తామన్నారు. ఈ కారణంగా ఈ మూడు రోజులు 15 వేల టోకెన్లు కేటాయిస్తామన్నారు. తిరుమలలో రద్దీకి అనుగుణంగా టోకెన్ల జారీ ఉంటుందని, టిక్కెట్లు లేని భక్తులు నేరుగా స్వామి వారిని వైకుంఠం 2 ద్వారా దర్శించుకోవచ్చని ఏవీ ధర్మారెడ్డి వెల్లడించారు. వీఐపీ బ్రేక్ సమయంలో మార్పులు చేస్తున్నామన్నారు. సామాన్య భక్తుల సౌకర్యం కోసం ఈ మార్పు చేస్తున్నామని తెలిపారు. రాత్రి క్యూలైన్ లో వచ్చిన సామాన్య భక్తులకు త్వరగా దర్శనం అయ్యేలా చేయాలని చైర్మన్ ఆదేశించారని, సాధ్యా సాధ్యాలను పరిశీలించి 8 గంటలకు మార్పు చేయాలని నివేదిక ఇస్తామన్నారు. ప్రయోగాత్మకంగా డిసెంబరు 1వ తేదీ నుంచి ఉదయం 8 గంటలకు వీఐపీ బ్రేక్ దర్శనాలు ప్రారంభిస్తామని చెప్పారు. దీంతో వసతి గదుల కేటాయింపులో ఒత్తిడి తగ్గనుందన్నారు. శ్రీవాణి ట్రస్టు ద్వారా దర్శనం పొందిన భక్తులకు తిరుపతిలోని మాధవం వసతి గృహంలో వసతి ఏర్పాటు చేస్తామన్నారు.

## పరుగులు పెడుతున్న 'తారకరామతీర్థ' పనులు

విజయనగరం, అక్టోబరు 31, ఉత్తరాంధ్రలో అత్యంత కీలకమైన తారకరామతీర్థ సాగరం ప్రాజెక్టును పూర్తి చేయడానికి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ ప్రాజెక్టులో అంతర్భాగమైన కుమిలి రిజర్వాయర్‌లో మిగిలిన పనులను పూర్తి చేయడానికి రూ.150.24 కోట్లతో జలవనరుల శాఖ అధికారులు జ్యుడిషియల్ ప్రివ్యూకు ప్రతిపాదనలు పంపారు.జ్యుడిషియల్ ప్రివ్యూ ఆమోదించగానే టెండర్ నోటిఫికేషన్ జారీ చేసి, ఎంపికైన కాంట్రాక్టర్‌కు పనులు అప్పజెప్పి, యుద్ధప్రాతిపదికన పూర్తి చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే విజయనగరం జిల్లాలో పూసపాటిరేగ, డెంకాడ, భోగాపురం మండలాల్లోని 49 గ్రామాల్లోని 24,710 ఎకరాలకు సాగు నీరందుతుంది. ఆ గ్రామాల్లో తాగు నీటికి కూడా 0.162 టీఎంసీలు సరఫరా చేస్తారు. విజయనగరం కార్పొరేషన్‌కు తాగునీటి కోసం 0.48 టీఎంసీలను సరఫరా చేస్తారు.వైఎస్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జలయజ్ఞంలో భాగంగా తారకరామతీర్థ సాగరం ప్రాజెక్టు చేపట్టారు. ఈ ప్రాజెక్టులో భాగంగా విజయనగరం జిల్లా గుర్ల మండలం కోటగండ్రేడు వద్ద చంపావతి నదిపై 184 మీటర్ల పొడవున బ్యారేజ్ నిర్మిస్తారు. అక్కడి నుంచి 13.428 కిలోమీటర్ల కాలువ ద్వారా కుమిలిలో నిర్మించే రిజర్వాయర్‌కు 2.7 టీఎంసీల నీటిని తరలిస్తారు.దీని ద్వారా కుమిలి చానల్ సిస్టమ్ పరిధిలోని 8,172 ఎకరాలను స్థిరీకరించడంతోపాటు కొత్తగా 16,538 ఎకరాలకు నీళ్లందిస్తారు. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఈ ప్రాజెక్టు పనులను త్వరితగతిన పూర్తి చేస్తున్నారు. ఈ ప్రాజెక్టులో అంతర్భాగమైన బ్యారేజ్ నిర్మాణం దాదాపు పూర్తయింది. మళ్లింపు కాలువ, కుమిలి రిజర్వాయర్ పనులు వేగంగా జరుగుతున్నాయి. కుమిలి రిజర్వాయర్ డైక్?2, డైక్?3లలో 2.2 కిలోమీటర్ల మట్టికట్ట పనుల్లో రూ.150.24 కోట్ల పనులు మిగిలాయి. వాటిని చేపట్టిన కాంట్రాక్టర్ చేతులెత్తేశారు. దీంతో 60?సీ నిబంధన కింద కాంట్రాక్టర్‌ను తొలగించి, ఆ పనులను మరో కాంట్రాక్టర్‌కు అప్పగించడానికి అధికారులు సిద్ధమయ్యారు. ఈమేరకు ప్రతిపాదనలను జ్యుడిషియల్ ప్రివ్యూకు పంపారుతారకరామతీర్థ సాగరం ప్రాజెక్టుకు అవసరమైన 3,446.97 ఎకరాల భూమికిగాను ఇప్పటికే 3,243.28 ఎకరాలను సేకరించారు. మిగతా 203.69 ఎకరాల సేకరణపై అధికారులు దృష్టి పెట్టారు. కుమిలి రిజర్వాయర్‌లో మూడు గ్రామాలు ముంపునకు గురవుతాయి. ఇందులోని 2,219 కుటుంబాలకు పునరావాసం కల్పించాలి. భూసేకరణ, పునరావాసానికే రూ.209.88 కోట్లు అవసరం. ప్రాజెక్టు పనులు పూర్తయ్యేలోగా నిర్వాసితులకు పునరావాసం కల్పించాలని అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. నిర్వాసితులకు పునరావాసం కల్పించాక చంపావతి నుంచి నీటిని మళ్లించి, ఆయకట్టుకు నీళ్లందించడంతోపాటు విజయనగరం కార్పొరేషన్‌కు తాగు నీరు సరఫరా చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## విశాఖ రాజధానికి మద్దతు తెలిపిన మెకనైజ్డ్ ఫిషింగ్ అసోసియేషన్

విశాఖపట్నం విశాఖ రాజధానికి మద్ద తుగా నాన్ పొలి టికల్ జేఏసీ చేస్తున్న ఉద్యమానికి ఏపీ మెకనైజ్డ్ ఫిషింగ్ పరిపాలన ఆపరేటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వాసు పల్లి జానకిరామ్ ప్రకటించారు.విశాఖ ఫిషింగ్ హార్బర్ ఏపీ మెకనైజ్డ్ ఫిషింగ్ బోట్ ఆపరేటర్స్ అసోసియేషన్ కార్యాలయంలో జరిగి న సమావేశంలో జేఏసీ నేతలతో మా ట్లాడుతూ విశాఖ పరిపాలన రాజధాని – పరిపాల న వికేంద్రీకరణకు మత్స్య కారుల సామాజిక వర్గ మద్దతు ఇస్తు న్నట్లు చెప్పారు.గత కొన్నేళ్లుగా ఉత్త రాంధ్ర వెనుకబాటుతనంతో అల్లాడి పోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ముఖ్యమంత్రులు కూడా ఉ త్తరాం ధ్రను విస్మరించారని ఆవేదన వ్యక్తం చేశారు.అమరావతి ఉద్యమం ఫేక్ ఉద్యమంతో పోల్చిన ఆయన జగన్ చిత్తశుద్ధితో రాష్ట్రంలో అన్ని ప్రాంతా లను అభివృద్ధి చేయాలని భావిస్తున్నా రని,విశాఖ గర్జనతో ప్రజల ఆకాంక్ష కూడా తెలిసిందని చెప్పారు.ఉత్తరాంధ్ర కోసం ఎంతని పోరాటానికైనా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.ఈ కార్యక్ర మానికి నాన్ పొలిటికల్ జేఏసీ కన్వీ నర్ ప్రొఫెసర్ లజపతిరాయ్, జేఏసీ నేతలు, మత్స్యకార సంఘం నాయకు లు పాల్గొన్నారు.

# టీడీపీ గాడిలో పడిందా...



గుంటూరు, అక్టోబరు 31,చంద్రబాబు నాయుడును ఒక విషయంలో మాత్రం మెచ్చుకోవచ్చు. తాను తీసుకున్న నిర్ణయాన్ని అన్ని ప్రాంతాల నేతలు సమర్థించే విధంగా ఆయన నేతలను గాడి లో పెట్టారు. ఎన్నికల సమీపిస్తున్న సమయంలో మూడు రాజధానుల అంశాన్ని అధికార వైసీపీ భుజానకెత్తుకుంది. ముఖ్యంగా ఉత్తారంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో రాజధానుల ఏర్పాటు చేయడానికి ఉద్యమాలకు సిద్ధమయింది. జేపీసీల పేరుతో ప్రజల ముందుకు వెళ్లి సెంటిమెంట్ ను రగిలించే ప్రయ్నతం చేస్తుంది. ఇన్నాళ్లూ ఏ విధమైన కార్యక్రమం అధికార వైసీపీ చేయకపోవడంతో టీడీపీ అమరావతి ఒక్కటే రాజధాని అంటూ అన్ని ప్రాంతాల నేతల చేత చెప్పించింది. అమరావతి రైతుల పేరిట ప్రజల్లో అవగాహన పెంచేందుకు రాజధాని రైతుల పాదయాత్ర వెనక కూడా టీడీపీ ఉందన్నది కాదనలేని వాస్తవం. ఇన్నాళ్లూ మౌనంగా ఉన్న వైసీపీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రజలలో మరింత సెంటిమెంట్ ను రాజేసేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. కర్నూలుకు న్యాయరాజధాని, విశాఖకు పరిపాలన రాజధాని కావాలంటూ ఇటు ఉత్తరాంధ్ర, అటు రాయలసీమల్లో ఆందోళనలు ప్రారంభమయ్యాయి. అయినా టీడీపీ నేతలు మాత్రం ఒక్క మాటపై నిలబడి ఉన్నారు. చంద్రబాబు తీసుకున్న నిర్ణయానికి తాము కట్టుబడి ఉంటామని చెబుతున్నారు. అధికారంలో లేనప్పుడు సహజంగా పార్టీ అధినేత మాట ఎవరూ పెద్దగా వినరు. తమ రాజకీయ ప్రయోజనాలను మాత్రమే నేతలు ఆశిస్తారు. వచ్చే ఎన్నికలలో తాము గెలిస్తే చాలని భావిస్తారు. కానీ ఇటు ఉత్తరాంధ్ర, అటు రాయలసీమ నేతలు అమరావతిని ఏకైక రాజధానిగా ఉండాలని చెబుతుండటం కొంత ఆ పార్టీలో ఉన్న క్రమశిక్షణకు ఉదాహరణ అని చెప్పక తప్పదు. ఎందుకంటే మూడు రాజధానుల ప్రతిపాదన చేసిన తొలి నాళ్లలో కొండ్రు మురళి వంటి నేతలు విశాఖకు రాజధానిగా కావాలని డిమాండ్ చేశారు. ఆ తర్వాత అలాంటి వారు కూడా తమ స్వరం మార్చుకున్నారు. గత ఎన్నికల్లో టీడీపీ తరుపున కేవలం 23 మంది ఎమ్మెల్యేలు మాత్రమే గెలిచారు. వారిలో ఎక్కువ మంది కోస్తాంధ్ర, ఉభయ గోదావరి జిల్లాలకు చెందిన వారే. ఉత్తరాంధ్రలో ఆరుగురు, రాయలసీమలో ఇద్దరు మాత్రమే గెలిచారు. కానీ పార్టీని వీడింది ఎక్కువగా కోస్తాంధ్రకు చెందిన వారే. అంటే అమరావతి రాజధాని ప్రాంతానికి దగ్గరగా ఉన్న జిల్లాల నుంచి ముగ్గురు ఎమ్మెల్యేలు పార్టీకి దూరమయ్యారు. మరెవ్వరూ టీడీపీ గడప దాటి వెళ్లలేదు. ఇది రాజకీయంగా కష్టసమయంలో చంద్రబాబు సక్సెస్ కు కారణంగా చెప్పుకోవాలి. తమ్ముళ్లందరూ ఒకే మాట మీద ఉన్నారు. ఇటు సిక్కోలు నంచి అటు అనంతపురం వరకూ చంద్రబాబు నిర్ణయానికి కట్టుబడి ఉన్నారు. ఆయన నాయకత్వాన్ని నమ్మి పార్టీ నేతలు కొనసాగడం చంద్రబాబు మద్దతుగా నిలుస్తున్నారన్నది వాస్తవం. తాజాగా పవన్ కల్యాణ్ కూడా కలసి వస్తారన్న సంకేతాలు వెలువడటంతో టీడీపీ మరింత మెరుగైన ఫలితాలను సాధిస్తుందన్న నమ్మకంలో అధినేత ఉన్నారు.

## అత్యాధునిక సౌకర్యాలతో అంబులెన్స్ సేవలు

విజయవాడ, ఎవరైనా ప్రాణాపాయంలో ఉన్న సమయంలో ఆ వ్యక్తి ప్రాణం నిలబెట్టడానికి ఒక్క సెకను కూడా ఎంతో విలువైంది. ముఖ్యంగా అత్యవసర పరిస్థితి ఏర్పడినప్పుడు.. ఆ వ్యక్తి ప్రాణాలు నిలబెట్టడానికి అంబులెన్స్ సేవలు ఎంతగానో ఉపయోగపడతాయి. ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలు ఈ అంబులెన్స్ సేవలను ఉచితంగా కూడా అందిస్తున్నారు కూడా.. తాజాగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఉచిత అంబులెన్స్ సర్వీసులను ప్రారంభించారు.ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గ జనసేన నాయకులు బత్తుల బలరామకృష్ణ మూడు ఉచిత అంబుల్నెన్ సర్వీసులను ఏర్పాటు చేశారు. ఈ అంబులెన్స్ సర్వీసులను మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో పవన్ కళ్యణ్ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్.. మనిషికి అత్యవసర పరిస్థితి ఏర్పడినప్పుడు.. ఈ అంబులెన్స్ సేవలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.ఈ మూడు అంబులెన్స్ లను సుమారు రూ.30 లక్షల సొంత ఖర్చుతో బత్తుల బలరామకృష్ణ ఏర్పాటు చేశారు. ఈ అంబులెన్సుల్లో అత్యాధునిక వెంటిలేటర్లు, అధునాతన లైఫ్ సపోర్టు యంత్రాలతో పాటు 40 రకాల వైద్య పరికరాలు పేషెంట్స్‌కి అందుబాటులో ఉంటాయి. ఈ మూడు అంబులెన్సులు మనిషికి ప్రాథమిక చికిత్సను అందించడంతో పాటు.. వెంతనే బాధిత వ్యక్తులను సమీప ఆస్పత్రికి చేర్చనున్నాయి.ఈ ఉచిత సర్వీసులు.. రాజానగరం నియోజకవర్గం పరిధిలోని ప్రజలకు ఉచితంగా సేవలను అందించనున్నాయి. ఎవరైనా బాధితులు అత్యవసర సేవల కోసం ఫోన్ చేస్తే.. వెంటనే బాధితులకు అందుబాటులో ఉంటాయని బలరామకృష్ణ పేర్కొన్నారు. ఈ సేవలను వినియోగించుకునేవారి కోసం ప్రత్యేక ఫోన్ నెంబర్లను కూడా ఏర్పాటు చేశారు. ఈ సర్వీసులు నేటి నుంచి రాజానగరం నియోజక వర్గ ప్రజలకు అందుబాటులోకి రానున్ననున్నాయి

# ఆలయాలకు కార్తీక శోభ



కర్నూలు, మాసాల్లోకెల్లా కార్తీక మాసం అత్యంత పవిత్రమైందని ప్రసిద్ధి. కార్తీకమాసానికి సమానమైన మాసమేదీ లేదు. మహిమాన్వితమైన కార్తీక మాసం శివ కేశవులకి ప్రీతికరమైన మాసం. ఈ నెలలో దేశం నలుమూలలా ఉన్న శివాలయాలు భక్తులతో కిటకిటలాడతాయి. శివయ్యకు రుద్రాభిషేకాలు, లక్ష బిల్వార్చనలు, రుద్ర పూజలు విశేషంగా నిర్వహిస్తారు. ఇక కార్తీక మాసంలోని సోమవారం భోళాశంకరుడిని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజిస్తారు. ఈ మాసం దానధర్మాలు చేస్తే పాపాల నుంచి విముక్తి లభించడమే కాకుండా మోక్షం లభిస్తుందని నమ్ముతారు. ఈరోజు కార్తీకమాసం తొలి సోమవారం. దీంతో తెల్లవారు జామునుంచే భక్తులు శివాలయాల వద్ద బారులు తీరారు. ఆంధ్రప్రదేశ్ లోని ప్రముఖ శైవ క్షేత్రం శ్రీశైలంలో భక్తుల రద్దీ నెలకొంది. వివరాల్లోకి వెళ్తే..శ్రీశైలంలో కార్తీకమాస మొదటి సోమవారం మల్లన్నకు ప్రీతికరమైన రోజు కావడంతో ముక్కంటి క్షేత్రం భక్తులతో కిక్కిరిసింది శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్ల దర్శనానికి భక్తులు వేలాదిగా తరలివచ్చారు శ్రీ స్వామి అమ్మవారి దర్శనానికి సుమారు ఐదు గంటల సమయం పడుతుంది భక్తులు తెల్లవారుజాము నుండే పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి కార్తీక దీపాలను వెలిగించి మొక్కులు తీర్చుకుంటున్నారు అలానే ఆలయం ముందు భాగంలో గల గంగాధర మండపం వద్ద, ఉత్తర శివమాడవీధిలో భక్తులు కార్తీక దీపాలను వెలిగించి కార్తీక నోములు నోచుకుంటున్నారు.కార్తీకమాసంలో భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో భక్తులందరికి స్వామివారి అలంకార దర్శనం మాత్రమే కల్పిస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు అలానే నేటి సాయంత్రం కార్తీక మొదటి సోమవారం పురస్కరించుకుని ప్రధానాలయం ఈశాన్య భాగంలో ఉన్న ఆలయ పుష్కరిణి వద్ద దేవస్థానం లక్షదీపోత్సవం, పుష్కరిణి హారతి నిర్వహించనున్నారు.

# అమల్లోకి ప్లాస్టిక్ నిషేధం...

విజయవాడ, ఏపీలో నవంబర్ ఒకటో తేది నుంచి ప్లాస్టిక్ ఫ్లెక్సీలను నిషేధిస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలపై ఒకవైపు ఆనందం.. మరో వైపు ఆందోళన వ్యక్తం అవుతున్నాయి. నవంబర్ ఒకటో తేది నుంచి ప్టాస్టిక్ ఫ్లెక్సీల ప్రింటింగ్ నిషేధించడంతో పాటు ఉన్న వాటిని తొలగించాలని ప్రభుత్వం ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఫ్లెక్సీ ప్రింటింగ్ వ్యాపారస్తులు ఆందోళనకు గురవుతున్నారు. లక్షల రూపాయలు రుణాలు తీసుకుని ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ వ్యాపార సంస్థలు ఉన్న పళంగా నిషేధిస్తే తాము ఉపాధి కోల్పోతామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. మరోవైపు కాన్వాస్‌లు, గోడలపై ప్రకటనలు రాసే కార్మికులు ఫ్లెక్సీలపై నిషేధంతో తిరిగి తమకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.రాజకీయ పార్టీలు ఏ కార్యక్రమం నిర్వహించాలన్న నాయకుల ఫ్లెక్సీలతో ఊదరగొడుతుంటారు. పెద్ద పెద్ద ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లు ఏర్పాటు చేసి నేతలకు స్వాగతాలు పలుకుతారు.. సభలు, సమావేశాలకు అయితే ఇక కొదవే లేదు. రోడ్డుకిరువైపులా ఫ్లెక్సీలతో నింపేస్తారు.. దీంతో పర్యావరణానికి పెనుముప్పుగా మారుతున్న ప్లాస్టిక్ ఫ్లెక్సీలపై కేంద్ర ప్రభుత్వం నిషేధంవైపు అడుగులు వేసింది.. అందులో భాగంగా జాతీయ హరిత ట్రిబ్యునల్ మార్గదర్శకాలు, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నవంబర్ 1వ తేదీ నుండి ఎపిలో ప్లాస్టిక్, ఫ్లెక్సీ బ్యానర్లు పూర్తిగా నిషేధిస్తూ ఎపి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ నిషేధంపై జాతీయ హరిత ట్రిబ్యునల్ ప్రత్యేక మార్గదర్శకాలను జారీ చేసింది.. ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వం నవంబర్ 1వ తేదీ నుండి ప్లాస్టిక్ బ్యానర్లు, ఫ్లెక్సీలు ఉత్పత్తిని నిషేధించింది. ఈ విషయంపై వారం రోజుల పాటు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ప్లాస్టిక్ బ్యానర్లు, ఫ్లెక్సీ ల స్థానంలో ప్రత్యామ్నాయాలను వినియోగించుకోవాలని ఫ్లెక్సీ ప్రింటింగ్ యజమానులకు అధికారులు సూచించారు. ఒకసారి వాడి పారేసే ప్లాస్టిక్ ను ఇప్పటికే పూర్తిస్థాయిలో నిషేధించాలని, మాంసం దుకాణాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ ప్లాస్టిక్ కవర్ల వినియోగించరాదని హెచ్చరించారు. ఇకపై క్రమం తప్పకుండా తనిఖీలు చేస్తామని నిబంధనలు పాటించకున్నా, ప్లాస్టిక్ వినియోగిస్తే భారీగా జరిమానా విధించడంతో పాటు, దుకాణాలను సీజ్ చేస్తామని అధికారులు హెచ్చరిస్తున్నారు.ఏపీ ప్రభుత్వం నవంబరు 1వ తేదీ నుంచి రాష్ట్రంలో ప్లాస్టిక్ ఫ్లెక్సీలను నిషేధిస్తూ నోటిఫికేషన్ జారీచేసింది. ప్లాస్టిక్ ఫ్లెక్సీల దిగుమతికి, ఉత్పత్తికి అనుమతి లేదని స్పష్టం చేసింది. ఫ్లెక్సీల వినియోగం, ప్రదర్శన, ముద్రణ, రవాణా వంటివాటిపై నిషేధం విధించింది. నగరాలు, పట్టణాల్లో అధికారులు దీనికి బాధ్యత వహించాలని ఆదేశించింది. గ్రామీణ ప్రాంతాల్లో ఫ్లెక్సీలు వాడకుండా చూడాల్సిన బాధ్యత కలెక్టర్లపై ఉంచింది. నిబంధనను అతిక్రమించి ఫ్లెక్సీ ఏర్పాటు చేస్తే 100 జరిమానా విధించనున్నారు. ప్రభుత్వ ఉత్తర్వులు అతిక్రమించినవారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోనున్నారు.. అందులో భాగంగా ఒంగోలులో ప్లాస్టిక్ ఫ్లెక్సీ యజమానులతో అధికారులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో నవంబర్ 1 వ తేది నుంచి ప్లాస్టిక్ ఫ్లెక్సీ బ్యానర్లను పూర్తిగా నిషేధిస్తున్నట్టు వ్యాపార సంస్థల యజమానులకు స్పష్టం చేశారు. ఈ నిషేధాన్ని అమలు చేయాల్సిన బాధ్యత పోలీసులు, జీఎస్టీ అధికారులు, రవాణా శాఖ అధికారులపై ఉంచారు. ప్లాస్టిక్ ఫ్లెక్సీ బదులుగా కాటన్ ఫ్లెక్సీలు, నేత వస్త్రాలు వాడాలని ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో తెలిపిందని ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వెంకటేశ్వర్లు తెలిపారు.ఈ పరిస్థితుల్లో లక్షల రూపాయలు బ్యాంకు రుణాలు తీసుకుని ఫ్లెక్సీ ప్రింటింగ్ సంస్థలను ఏర్పాటు చేసుకున్న వ్యాపారస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒక్క ప్రకాశంజిల్లాలోనే వందకు పైగా ఫ్లెక్సీ ప్రింటింగ్ వ్యాపార సంస్థలు ఉన్నాయని, ప్రస్తుతం వీటి మనగడ ప్రశ్నార్ధకంగా మారిందని వాపోతున్నారు. కనీసం ఏడాది పాటు సమయం ఇస్తే ఇతర వ్యాపారాలవైపు మళ్లేందుకు అవకాశం ఉంటుందని కోరుతున్నారు. లేకుంటే ఈ ఫ్లెక్సీ ప్రింటింగ్ రంగంలో పనిచేస్తున్న టెక్నీషియన్లు, డిటిపి ఆపరేటర్లు, వర్కర్లు ఉపాధి లేక రోడ్డున పడతారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

## సమస్యలకు ఆత్మహత్య పరిష్కారం కాదు

**సమస్యలుంటే ప్రభుత్వం,పోలీసు శాఖ దృష్టికి తీసుకురావాలి**

**జిల్లా ఎస్.పి కే.కే.ఎన్ అన్బురాజన్**



కడప సమస్య ఉంటే దాని పరిష్కారం కూడా వెన్నంటే ఉంటుందని, ధైర్యం కోల్పోకూడదని జిల్లా ఎస్.పి కే.కే.ఎన్ అన్బురాజన్ పేర్కొన్నారు. ఆత్మహత్య సమస్యకు పరిష్కారం కాదని, ఎవరికైనా ఎలాంటి సమస్యలున్నా ప్రభుత్వం, పోలీసు శాఖ దృష్టికి తీసుకురావాలని హితవు పలికారు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సత్వరం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్.పి భరోసా ఇచ్చారు. ఆదివారం జిల్లా ఎస్.పి కే.కే.ఎన్ అన్బురాజన్ ఈ మేరకు పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఆర్థిక, ఇతరత్రా సమస్యలు, ఇబ్బందులున్నాయని వాటిని ఎదుర్కోలేక క్షణికావేశంలో అర్ధాంతరంగా తనువు చాలిస్తే కుటుంబాలు చిన్నాభిన్నమై భవిష్యత్తు అంధకారంలోకి వెళుతుందనే విషయం గ్రహించాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో ఆత్మహత్య ఆలోచన దరిచేరనివ్వవద్దని ఎస్.పి విజ్ఞప్తి చేశారు. ఎవరికైనా ఎలాంటి సమస్యలు లేదా ఇబ్బందులున్నా తన ఫోన్ నెంబర్ 9440796900 కు ఫోన్ చేయాలని, వెంటనే సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని ఎస్.పి కే.కే.ఎన్ అన్బురాజన్ హామీ ఇచ్చారు

## నంబరు ప్లేట్లు లేని వాహనాలు సీజ్?

**నిబంధనలు పాటించకపోతే జరిమానాలు**

**పెద్దపల్లి ఏసీపీ సారంగపాణి**

సుల్తానాబాద్ నంబరు ప్లేట్లు లేకుండా వాహనదారులు తమ వాహనాలు నడిపితే సీజ్ చేస్తామని పెద్దపల్లి ఏసీపీ సారంగపాణి పేర్కొన్నారు. సోమవారం సుల్తానాబాద్ పట్టణంలోని తెలంగాణ చౌరస్తా వద్ద పోలీస్ అధికారులు వాహనాల తనిఖీ చేపట్టారు. నంబరు ప్లేట్లు లేని వాహనాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ వాహనదారులు తమ వాహనాలకు ముందు, వెనక తప్పనిసరిగా నంబరు ప్లేట్లు అమర్చుకోవాలన్నారు. నంబరు ప్లేట్లు లేకుండా వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమన్నారు. అలాంటి వాహనాలను గుర్తించి సీజ్ చేస్తున్నామన్నారు. రవాణా శాఖ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, లేకపోతే జరిమానాలు తప్పవన్నారు. పెద్దపల్లి సబ్ డివిజన్ పరిధిలో ప్రతినిత్యం వాహనాల తనిఖీతోపాటు బ్రీత్ అనలైజర్ ద్వారా తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష పడుతుందన్నారు. తనిఖీలలో సుల్తానాబాద్ సీఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్ఐ లు ఉపేందర్, వినితతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

## నగరంలో పారిశుధ్య పనులు పరిశీలన

**కమిషనర్ జి ఎస్ ఎస్ ప్రవీణ్ చంద్**

కడప కడప నగరంలో ని డ్రైనేజీ వ్యవస్థను పటిష్ఠం చేయాల్సిన అవసరం ఉందని కమిషనర్ జి సూర్య సాయి ప్రవీణ్ చంద్ చంద్ అన్నారు సోమవారం మార్నింగ్ విసిట్ లో భాగంగా కో-ఆపరేటివ్ కాలనీ ,అంగడి వీధి, సాయి పేట, చిన్నమ్మాచుపల్లి, చిలకభావి సబియపుర స్ట్రీట్ ప్రాంతాలలో జరుగుతున్న పారిశుధ్య పనులను తనిఖీ చేశారు ఈ సందర్భంగా కమిషనర్ జి ఎస్ ఎస్ ప్రవీణ్ చంద్ మాట్లాడుతూ వర్కర్స్ కి కావలసిన పరికరాలను చేతి గ్లౌజ్ లు ఏర్పాటు చేయాలని సూచించారు. కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకుని వారికి రావలసి జీతాలు త్వరలో ఏర్పాటు అయ్యే విధంగా తగు చర్యలు చెప్పట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డోర్ టు డోర్ గర్భజ్ కలెక్షన్, తడి చెత్త పొడి చెత్త వేరు చేయడంపై ప్రజలకు అవగాహన కల్పించడం, రోడ్ స్వీపింగ్, రోజువారీగా క్లాప్స్ ఆటో లు డివిజన్ లలో 2 సార్లు చెత్త స్వీకరించాలని సూచించారు చెత్త స్వీకరణను ఎప్పటికప్పుడు శుభ్రం చేసే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా సానిటేషన్ విభాగ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కాలువలలో సిల్ట్ తీయించిన తదుపరి అప్రాంతం నుండి సిల్ట్ ను వెంటనీ తొలగించి ప్రజలకి ఇబ్బంది కలుగకుండా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు

## రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన హోం మంత్రి

కొవ్వూరు పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో భాగంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని హోంమంత్రి తానేటి వనిత ప్రారంభించారు. కొవ్వూరు లోని యువరాజ్ ఫంక్షన్ హాల్ లో బ్లడ్ డొనేషన్ క్యాంప్ లో దాదాపు నాలుగు వందల మందికి పైగా రక్తదానం చేయడం జరిగింది. కొవ్వూరు సబ్ డివిజన్ డిఎస్పీ శ్రీనాథ్, సీఐ లు, ఎస్సైలు, కానిస్టేబుల్స్, ఇతర శాఖల అధికారులు, యువకులు, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేశారు. విధి నిర్వహణ లో అమరవీరులైన పోలీసులను స్మరించుకుంటూ మెగా రక్త దాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని హోంమంత్రి తానేటి వనిత గారు పేర్కొన్నారు. ఆక్సిడెంట్ లాంటి అత్యవసర సమయాల్లో బ్లడ్ డొనేషన్ చేసిన వారి రక్తం ప్రాణాలను నిలపెడుతుంది అన్నారు. పోలీసులు కరోనా లాంటి విపత్కర సమయాల్లో ఫ్యామిలీ, ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పని చేసారని హోంమంత్రి కొనియాడారు. రాష్ట్రంలో ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థ అనేక సత్ఫలితాలను ఇస్తోందని పేర్కొన్నారు. పోలీసులు చేస్తున్న సేవలకు ప్రజల్లో మంచి గుర్తింపు, నమ్మకం వచ్చిందన్నారు. పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ హోంమంత్రి అభినందనలు తెలిపారు.

## హిందూపూర్ పట్టణంలో హై టెన్షన్

హిందూపురం వైసీపీ నేత చౌళూరు రామక్రిష్ణారెడ్డి దారుణహత్యాఘటనలో న్యాయం జరగలేదంటూ, నిజమై న నిందితులను వదిలేశారని రెడ్డి జేఏసీ సోమవారం తలపెట్టిన హిందూపురం బంద్ ఉత్కంఠ రేపుతోంది. ఇప్పటికే ఈ హత్య కేసు నిందితులను అరె?స్ట చేసి రిమాండుకు పంపడం జరిగింది. కానీ ఈ కేసులో మరికొంతమంది పేర్లు తప్పించారని రెడ్డిజేఏసీ సం ఘం శనివారం పట్టణంలో సమావేశమై, సోమవారం బంద్కు పి లుపునిచ్చిన విషయం తెలిసిందే. అయితే రెడ్డి జేఏసీ సంఘం నా యకుల ఆరోపణలపై ఇనచార్జ్ డీఎస్పీ రమాకాంత్ స్పందించారు. కేసు దర్యాప్తు పారదర్శకంగా జరిగిందని విలేకరుల సమావేశంలో వెల్లడించారు.

## భారతరత్న భారత తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ 147 వ జయంతి ఉత్సవాలు

ప్రైవేట్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా...



ఆళ్లగడ్డ అక్టోబర్ 31 భారత రత్న ఉక్కు మనిషి భారత తొలిత ఉప ప్రధాని సర్దార్ వల భాయ్ పటేల్ 147 వ జయంతిని పురస్కరించుకుని జాతీయ ఐక్యత దినోత్సవం ది ఆళ్ళగడ్డ ప్రైవేట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అస్సోసియేషన్ ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రైవేట్ ఆన్ ఎయిడెడ్ స్కూల్ మేనేజ్మెంట్ అస్సోసియేషన్ నంద్యాల డివిజన్ అధ్యక్షులు ు. అమీర్ బాషా ఆధ్వర్యంలో ఆళ్ళగడ్డ నగర పంచాయతీ పరిధిలోని పడకండ్ల లోని కె.పి.జి స్కూల్ లో ఉపాధ్యాయులు. రఫి,జోనో డబ్,శుభ, దేవి,సిద్ధు,శాస్త్రి,లక్ష్మి రెడ్డి మరియు విద్యార్థులతో కలిసి సర్దార్ వల బాయ్ చిత్ర పటానికి పూలమాల అర్పించి భారత్ మాతకి జై,సర్దార్ వల బాయ్ పటేల్ అమరహే అంటూ నినాదాలతో మరియు జాతీయ ఐక్యత దినోత్సవం ప్రతిజ్ఞ చేసి గణమైన నివాళి అర్పించి తమ దేశ భక్తి ని చాటి చెప్పారు.

### యువతకు దిక్సూచి సర్దార్ వల్లభాయ్"పటేల్"

కోవూరు మండలం...,. స్వాతంత్ర సమరయోధుడిగా, భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడిగా, మొట్టమొదటి హోం శాఖ మంత్రిగా, రాజ్యాంగ సభ సభ్యుడుగా, భారతదేశానికి ఎనలేని కృషి చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ యువతకి దిక్సూచని మండల విద్యాశాఖ అధికారి ఎం. దిలీప్ కుమార్ అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం మండల విద్యాశాఖ కార్యాలయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 147వ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 565 సంస్థానాలను దేశంలో విలీనం చేసి ఉక్కు మనిషిగా పటేల్ భావితరాలకు మార్గదర్శకుడన్నారు. దండి ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమంలో కీలకపాత్ర పోషించారని గుర్తు చేశారు. ప్రాథమిక హక్కుల కమిటీ చైర్మన్గా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి బాటలు వేశారన్నారు. మద్యపాన నిషేధం, అంటరానితనంపై అలుపెరగని పోరాటం చేసిన పటేల్ చూపిన దీరత్వం ఆదర్శప్రాయమన్నారు.

## బలిజలు అన్ని రంగాల్లో ముందుండాలి



ఆళ్లగడ్డ ; బలిజలు అన్ని రంగాలలో ముందుండాలని, బలిజలు ఐక్యంగా పోరాడితేనే సమస్యలు పరిష్కారమవుతాయని, బలిజల అభివృద్ధికి పాటుపడే పార్టీలకే తాము మద్దతు తెలుపుతామని బలిజ సంఘం నాయకులు, హైకోర్టు ప్రముఖ న్యాయవాది గోగి శెట్టి నరసింహారావు, సత్రం అధ్యక్షులు శెట్టి విజయ్ కుమార్ ,అన్న సత్రం గౌరవ అధ్యక్షులు పత్తి, హైదరాబాద్ సుమన్, ఉపాధ్యక్షులు సంజీవరాయుడు, పత్తి సత్యనారాయణ, చాగలమర్రి ఎంపీపీ రామిశెట్టి వీరభద్రుడు, సి వి రమణారావు, న్యాయవాది సుబ్బారామిరెడ్డి, బాచేపల్లి తిరుపాలు తదితరులు పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ మండలం అహోబిలం లోని పాత బలిజ సత్రంలో బలిజ సంఘం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. హైకోర్టు ప్రముఖ న్యాయవాది సత్రం గౌరవ సలహాదారుడు గోగి శెట్టి నరసింహారావు మాట్లాడుతూ సమాజంలో బలిజలు కూడా అన్ని రంగాలలో ముందుకు రావాలని, తమ కులం లో విద్యలో చక్కని ప్రతిభ ఉన్న విద్యార్థులకు తాను సొంతంగా స్కాలర్షిప్ లు ఇస్తానని చెప్పారు. రాజకీయంగా ఎదగాలన్న ఆకాంక్ష కలవారిని కూడా ఆర్థికంగా ఆదుకుంటామని తెలిపారు. ఈ సత్రం లో యాత్రికులకు నిత్యాన్నదానం అందిస్తామని పేర్కొన్నారు. సంఘం తరపున సేవాకార్యక్రమాలను చేపడతామన్నారు. నిత్యాన్నదాన కార్యక్రమాన్ని చేపట్టేందుకు అందరూ కలిసిగట్టుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సంఘం అభివృద్ధి చెందాలన్నా, ముందుకు రావాలన్నా సమిష్టి కృషి సాధ్యమని చెప్పారు. రాష్ట్రం నలుమూల నుంచి ఎక్కడి నుంచి తమ వద్దకు వచ్చినా అన్నదానం చేయాలని పిలుపునిచ్చారు. బలిజలు కష్టపడి పైకి వచ్చారని, కష్టం విలువ తమకు తెలుసునని, విద్య, ఆర్థికంగా, రాజకీయంగా అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. వ్యవసాయ ఆధారిత బలిజ రైతులకు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. విద్య, వివాహాల కోసం తమవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉ ంటుందన్నారు. ఈ సత్రాన్ని రైతులు, అన్నివర్గాల ప్రజల వినియోగంలోకి

బలిజ సంఘం నాయకులు

- బలిజలు ఐక్యంగా పోరాడితేనే సమస్యల పరిష్కారం
- బలిజల అభివృద్ధికి పాటుపడే పార్టీలకే మద్దతు తెలుపుతాం
- బలిజ సంఘానికి ప్రధాన నాయకుడిని నియమిస్తాం
- బలిజ విద్యార్థులకు స్కాలర్షిప్లు అందిస్తాం.
- సత్రం అందరికీ వినియోగంలోకి తీసుకొస్తాం



తెచ్చేలా కృషి చేస్తామన్నారు. త్వరలోనే గ్రామ కమిటీలను ఏర్పాటు చేసి గ్రామస్థాయిలో సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి సంఘం తరపున తీసుకోవాల్సిన విధి విధానాలపై చర్చిస్తామన్నారు. పది తరగతిలో 90 శాతానికి పైగా మార్కులు సాధించిన ప్రతి విద్యార్థికి రూ.5,100 చొప్పున నగదును అందజేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. చదువుతోను ఉజ్వల భవిష్యత్ సాధ్యపడుతుందని, ప్రతి బలిజ విద్యార్థి బాగా చదువుకుని జీవితంలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. యేడాది క్రితం సత్రంలో గదులను ఏర్పాటు చేయగా, అందరికీ ఉపయోగకంగా ఉందన్నారు. సత్రం వల్ల వచ్చే నగదును సంఘం అభివృద్ధికి ఖర్చు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సత్రం అధ్యక్షులు శెట్టి విజయ్ కుమార్ , ఉపాధ్యక్షులు సంజీవరాయుడు, అన్నసత్రం గౌరవ అధ్యక్షులు పత్తి సత్యనారాయణ, సలహాదారులు గోగిశెట్టి నరసింహారావు, హైదరాబాద్ సుమన్, సివీ రమణారావు వైఎస్సార్సీపీ చాగలమర్రి ఎంపీపీ రామిశెట్టి వీరభద్రుడు, న్యాయవాది సుబ్బారామిరెడ్డి, బాచేపల్లి తిరుపాలు, రుద్రవరం మండలం కొల్లం పుల్లయ్య, శిరివెళ్ల మండల యామగురప్ప, మైలేరి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిసింద్రీ చిన్న పిల్లల ఆసుపత్రి నూతన భవనంలో ప్రారంభం.

నంద్యాల మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా గత నాలుగు సంవత్సరాలుగా ప్రజలకు సేవలు అందిస్తున్న సిసింద్రీ చిన్న పిల్లల ఆసుపత్రి ఆదివారం పద్మావతి నగర్ వెయిన్ రోడ్ లో నూతన భవనంలో మార్చి ప్రారంభించారు.సిసింద్రీ చిన్న పిల్లల ఆసుపత్రి పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి డాక్టర్ సురేంద్రనాథ్ రెడ్డి ఏర్పాటుచేసిన నూతన ఆసుపత్రి ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ ప్రారంభించారు.ఆసుపత్రులోని వివిధ విభాగాలను ఐఎంఏ నంద్యాల శాఖ అధ్యక్షులు డాక్టర్ జఫ్రుల్ల, కార్యదర్శి డాక్టర్ చంద్రశేఖర్, కోశాధికారి డాక్టర్ పనిల్ కుమార్, రాష్ట్ర కమిటీ నాయకులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి డాక్టర్ అనిల్ కుమార్ డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి డాక్టర్ సురేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ నూతన భవనంలో మరింత మెరుగైన సదుపాయాలు, అత్యాధునిక పరికరాలు ఏర్పాటు చేసి నవజాత శిశువులకు, చిన్న పిల్లలకు వేరువేరుగా అత్యవసర చికిత్స అందించే ఐసీయూలను ఏర్పాటు చేశామని చెప్పారు. అవసరమైన వెంటిలేటర్లు, పరీక్షల యంత్రాలు ఏర్పాటు చేశామన్నారు. నగరాల స్థాయి వసతులతో వైద్యం అందిస్తున్న ప్పటికి, నంద్యాల స్థాయి ఖర్చుల లోనే వైద్యం అందిస్తున్నామని చెప్పారు.డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ డాక్టర్ మధుసూదన్ రెడ్డి, డాక్టర్ సురేంద్రనాథ్ రెడ్డి సిసింద్రీ ఆసుపత్రి నెలకొల్పి గత నాలుగు సంవత్సరాలుగా నవజాత శిశువుల,చిన్నపిల్లల వైద్యంలో మంచి పేరు తెచ్చుకున్నారని, నూతన భవనంలో నగరాల స్థాయి పరికరాలతో నంద్యాలలో వైద్యం అందించడానికి ముందుకు రావడం హర్షనీయమన్నారు. ఉన్నత స్థాయి వైద్య సేవలు ప్రజలకు అందివ్వాలని కోరారు.డాక్టర్ జఫరుల్లా, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ మధుసూదన్ రెడ్డి ,డాక్టర్ విజయ భాస్కర్ రెడ్డి ,డాక్టర్ అనిల్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సిసింద్రీ ఆసుపత్రి కంటి వైద్య నిపుణురాలు డాక్టర్ క్రాంతి, రేడియాలజీ నిపుణులు డాక్టర్ భాగ్యలక్ష్మి, ప్రముఖ వైద్యులు డాక్టర్ సహదేవుడు, డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ రాకేష్ రెడ్డి పట్టణానికి చెందిన వైద్యులు అధిక సంఖ్యలో పాల్గొని ఆసుపత్రి నిర్వాహకులను అభినందించారు.

### తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ

తిరుమల కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనము కోసం భక్తులు పెద్ద ఎత్తున తిరుమలకు చేరుకుంటున్నారు. శని ఆదివారాలు కావడంతో స్వామివారి దర్శనం కోసం తిరుమలకి వస్తున్నారు. వైకుంఠం కంపార్ట్మెంట్లన్నీ నిండి భక్తులు బయట క్యూ లైన్ లో స్వామివారి దర్శనం కోసం వేచి ఉన్నారు. నిన్న ఒక్కరోజే దాదాపు 84 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారి దర్శనానికి దాదాపు 22 గంటల పైన పడుతుంది. క్యూలైన్లో భక్తుల సౌకర్యార్థం టీటీడీ అధికారులు అన్న ప్రసాదం, త్రాగునీరు ఏర్పాటు చేస్తున్నారు.

## కాంతారాను చుట్టుముట్టిన వివాదం




కన్నడ హీరో దర్శకుడు రిషబ్ శెట్టి నటించి తెరకెక్కించిన సెన్సేషల్ మూవీ 'కాంతార'కు వివాదాలు తప్పడం లేదు. ఓ పాటను కాపీకొట్టారన్న విమర్శలు ఇప్పుడు చుట్టుముట్టాయి. సప్తమి గౌడ హీరోయిన్ గా నటించిన ఈ మూవీని 'కేజీఎఫ్' మేకర్స్ హోంబలే ఫిలింస్ అధినేత విజయ్ కిరగందూర్ నిర్మించారు. ఎలాంటి అంచనాలు లేకుండా కన్నడలో విడుదలైన ఈ మూవీ అక్కడ సంచలన విజయాన్ని సాధించడమే కాకుండా బాక్సాఫీస్ వద్ద వసూళ్ల సునామీని సృష్టించింది. కన్నడ వెర్షన్ లో రికార్డు స్థాయి విజయాన్ని సాధించడమే కాకుండా వంద కోట్లకు పైగా వసూళ్లని రాబట్టి ఔరా అనిపించింది. తెలుగుతో పాటు తమిళ మలయాళ హిందీ భాషల్లోనూ విడుదల చేయగా, తెలుగులో సంచలనాలు సృష్టిస్తోంది. ఇటీవల విడుదలైన ఈ మూవీ 13 రోజులకు గానూ ప్రపంచ వ్యాప్తంగా రూ. 45 కోట్ల గ్రాస్ ని వసూలు చేసి విస్మయాన్ని కలిగిస్తోంది. కన్నడలో సంచలనాలు సృష్టించిన ఈ మూవీ తెలుగులోనూ అదే స్థాయి వసూళ్లని రాబడుతుండటం పలువురు ట్రేడ్ వర్గాలని ఆశ్చర్యానికి గురిచేస్తోంది. పరిచయం లేని హీరోకు తెలుగు ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతుండటంతో 'కాంతార' సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. హిందీలోనూ ఇదే స్థాయి వసూళ్లని రాబడుతూ అక్కడిట్రేడ్ పండితుల్ని విస్మయానికి గురిచేస్తున్న 'కాంతార' ప్రస్తుతం టాక్ ఆఫ్ ది ఇండియాగా మారింది. విమర్శకులతో పాటు సినీ స్టార్స్ క్రేజీ హీరోలు బాలీవుడ్ దర్శకులు హీరోయిన్ లు కూడా ఈ మూవీపై ప్రశంసల వర్షం కురిపిస్తోంది. ఈ నేపథ్యంలో 'కాంతార' చుట్టూ కాపీ వివాదం నెలకొన్న విషయం తెలిసిందే. భూతకోల ఆధారంగా తెరకెక్కిన ఈమూవీలోని క్లైమాక్స్ సన్నివేశాల్లో 'వరాహ రూపం దైవ వరిష్టం..' అంటూ సాగే పాట ఇప్పుడు వివాదంగా మారింది.ఈ సినిమాకు అత్యంత కీలకంగా నిలిచిన ఈ పాట చుట్టూ వివాదం నెలకొన్న విషయం తెలిసిందే. ఈ పాట కాపీ అంటూ మలయాళంకు చెందిన 'తైక్కుడం బ్రిడ్జ్' మ్యూజిక్ బ్యాండ్ వారు సంచలన ఆరోపణలు చేశారు. తాము విడుదల చేసిన 'నవరసం' ని కాపీ చేశారంటూ ఆరోపణలు చేశారు. అంతే కాకుండా ఆ పాటని సినిమా నుంచి తొలగించాల్సిందే అంటూ 'తైక్కుడం బ్రిడ్జ్' మ్యూజిక్ బ్యాండ్ వారు కోర్టుని ఆశ్రయించారు. దీంతో కేరళలోని థియేటర్లతో పాటు ఇతర స్ట్రీమింగ్ ఎ÷-లాట్ ఫామ్ లలో 'వరాహ రూపం' పాటను ప్లే చేయకూడదని వెంటనే తొలలగించాలని కేరళ కోజికోడ్ సెషన్స్ కోర్టు 'కాంతార' నిర్మాతలకు ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో చిత్ర నిర్మాత దర్శకుడు మ్యూజిక్ డైరెక్టర్ తో పాటు ఓటీటీ స్పాట్గి÷ వంటి సంస్థలకు నోటీసులు జారీ చేసి 'కాంతార' టీమ్ కు షాకిచ్చింది. ఈ నేపథ్యంలో సినిమాకు అత్యంత కీలకంగా నిలిచిన ఈ పాటని 'కాంతార' టీమ్ తొలిగిస్తే సినిమాకు ఆయువు పట్టుని కోల్పోయినట్టేనని అదే జరిగితే 'కాంతార' థియేటర్లలో రన్ కష్టమేననే కామెంట్ లు వినిపిస్తున్నాయి.

## ఆదిపురుష్ రన్టైమ్ మరీ ఎక్కువా !




ప్రభాస్ అభిమానులతో పాటు సినీ సెలబ్రెటీలు కూడా ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న చిత్రం 'ఆదిపురుష్'. 'సాహో', 'రాధేశ్యామ్' వంటి బ్యాక్ టు బ్యాక్ ఎ÷-లాపుల తర్వాత ప్రభాస్ 'ఆదిపురుష్'తో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. ఇప్పటికే చిత్రం నుండి రిలీజైన పోస్టర్లు, టీజర్ సినిమాపై విపరీతమైన అంచనాలు క్రియేట్ చేశాయి. టీజర్కు మొదట మిశ్రమ స్పందన వచ్చినప్పటికీ.. ఆ తర్వాత 3డీలో రిలీజ్ చేయడంతో ప్రేక్షకుల నుండి పాజిటీవ్ రెస్పాన్స్ వచ్చింది. ఓం రౌత్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులలో బిజీగా ఉంది. మైథలాజికల్ కాన్సెప్ట్తో తెరకెక్కిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 12న రిలీజ్ కానుంది. ఇదిలా ఉంటే తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఓ వార్త నెట్టింట వైరల్గా మారింది.ఈ సినిమా రన్టైం మరీ ఎక్కువగా ఉన్నట్లు టాక్ వినిపిస్తుంది. ఆదిపురుష్ రన్ టైం దాదాపు 3 గంటల 16 నిమిషాలు ఉండనుందట. అయితే ఇంత లెంగ్త్ రన్ టైం ఉంటే ఆదిపురుష్ చిత్రాన్ని ప్రేక్షకులు ఎంజాయ్ చేస్తారా అనే ప్రశ్న అందరిలోనూ మెదులుతుంది. కాగా ఆదిపురుష్ రన్ టైం నిజంగానే అంత ఎక్కువగా ఉందా అనేది తెలియాల్సి ఉంది. ఈ చిత్రాన్ని ఓం రౌత్ రామాయణం నేపథ్యంలో తెరకెక్కించాడు. ప్రభాస్ రాముడి పాత్రలో నటించగా.. కృతి సనన్ సీతాదేవి పాత్రలో కనిపించనుంది. బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీఖాన్ రావణాసురుడుగా కనిపించనున్నాడు. ఈ చిత్రాన్ని టీ-సిరీస్, రెట్రో్ ÷ల్స్ సంస్థలు అత్యంత భారీ బ్జడెట్తో దాదాపు రూ.500 కోట్లతో నిర్మించాయి.

## సూపర్ హిట్ మూవీ సీక్వెల్.. ఉసూరుమనిపించారు

నందమూరి కళ్యాణ్ రామ్ చాలా సంవత్సరాల తర్వాత బింబిసార సినిమా తో సక్సెస్ ను దక్కించుకున్నాడు. కమర్షియల్ గా.. టాక్ పరంగా కలెక్షన్స్ పరంగా ఇలా అన్ని రకాలుగా బింబిసార సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకోవడంతో నందమూరి అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇదే జోష్ తో కళ్యాణ్ దూసుకు వెళ్లాలని అభిమానులు కోరుకుంటున్నారు.కళ్యాణ్ రామ్ ప్రస్తుతం డెవిల్ సినిమా లో నటిస్తున్న విషయం తెల్సిందే. ఆ సినిమా పూర్తి



అవ్వడమే ఆలస్యం వెంటనే బింబిసార సీక్వెల్ ను చేయబోతున్నట్లుగా ఇప్పటి వరకు నందమూరి అభిమానులతో పాటు సాధారణ ప్రేక్షకులు అంతా కూడా మాట్లాడుకుంటున్నారు.కానీ తాజాగా బింబిసార దర్శకుడు వశిష్ఠ్ ఆ విషయం నిజం కాదు అన్నాడు. వెంటనే బింబిసార సినిమా యొక్క సీక్వెల్ ను మొదలు పెట్టలేం అన్నాడు. ప్రస్తుతం కళ్యాణ్ రామ్ గారికి ఉన్న కమిట్ మెంట్స్ అన్నీ పూర్తి అవ్వడంతో పాటు సీక్వెల్ కోసం మంచి కథ సెట్ అయినప్పుడు మాత్రమే తాము సీక్వెల్ ను మొదలు పెట్టబోతున్నట్లుగా పేర్కొన్నాడు.దర్శకుడు వశిష్ఠ్ చెబుతున్న దాని ప్రకారం రాబోయే రెండు మూడు సంవత్సరాల్లో సూపర్ హిట్ సినిమా యొక్క సీక్వెల్ గురించిన ఎలాంటి చర్చ ఉండే అవకాశం లేదు. అసలు ఇప్పట్లో సీక్వెల్ యొక్క చర్చలు కూడా మొదలు అయ్యే అవకాశం లేదు అంటూ ఆయన మాటలు విన్న తర్వాత మీడియా వర్గాల వారు మాట్లాడుకుంటున్నారు.మొత్తానికి సూపర్ హిట్ సినిమా యొక్క సీక్వెల్ ను వెంటనే మొదలు పెడితే చూద్దాం అనుకున్న నందమూరి అభిమానులకు దర్శకుడి మాటలు ఉసూరుమనిపించే విధంగా ఉన్నాయంటూ కామెంట్స్ వస్తున్నాయి. ఇప్పుడు కాకున్నా బింబిసార సీక్వెల్ ఎప్పుడు వచ్చినా తప్పకుండా కళ్యాణ్ రామ్ కి మరో విజయాన్ని తెచ్చి పెడుతుందని అంటున్నారు.

## సూర్యకుమార్పై పాక్ మాజీ క్రికెటర్ల ప్రశంస

సిడ్నీ: ఇండియన్ బ్యాటర్ సూర్యకుమార్ ఆట తీరు అందర్నీ అట్రాక్ట్ చేస్తోంది. అతని బ్యాటింగ్ శైలిని పాకిస్థాన్ మాజీ క్రికెటర్లు మెచ్చుకుంటున్నారు. టీ20



క్రికెట్లో వెరైటీ షాట్లతో సూర్యకుమార్ అలరిస్తున్న విషయం తెలసిఇందే. పాక్ మాజీ క్రికెటర్ షోయెబ్ మాలిక్ తెగ ప్రశంసలు కురిపించాడు. చాలా రకాల షాట్లు సూర్య ఆడగలడని షోయెబ్ తెలిపారు. బౌలర్ మైండ్ను అంచనా వేసి మరీ సూర్య షాట్లు కొడుతున్నాడని కితాబు ఇచ్చారు.ఓ స్పోర్ట్స్ ఛానల్తో మాట్లాడుతూ షోయెబ్ ఈ వ్యాఖ్యలు చేశాడు. బౌలర్లోని పేస్, బౌన్స్ను సూర్య ఎలా వాడుకుంటున్నారన్న అంశంపై షోయెబ్ మాలిక్, వసీం అక్రమ్లు చర్చించుకున్నారు. అయితే బౌలర్ను అంచనా వేసి స్కూప్, ల్యాప్ షాట్లలను సూర్య కొడుతున్న తీరు అద్భుతమని షోయెబ్ మెచ్చుకున్నాడు. షాట్లు కొట్టే తీరు, అతని వద్ద ఉన్న టెక్నిక్ చాలా బాగున్నాయని, షార్ట్ కొట్టేందుకు ఎలివేషన్ లేకున్నా.. అలాంటి స్థితిలోనూ అతను తన షాట్ను సమర్థవంతంగా ఆడుతున్నాడని షోయెబ్ తెలిపాడు.బౌలర్ మెదడులో ఉన్న ఆలోచనల రీతిలో సూర్య బ్యాటింగ్ చేస్తున్నాడని, ఒకవేళ బ్యాటర్ షార్ట్ బాల్స్ బాగా ఆడితే, అప్పుడు బౌలర్ ఫుల్ లెన్త్ బాల్స్ వేస్తాడని, ఆ సమయంలోనూ సూర్య తన హిట్టింగ్ కొనసాగిస్తున్నాడని మాలిక్ అన్నాడు. సౌతాఫ్రికాతో పెర్త్లో జరిగిన మ్యాచ్ సూర్య ఆడలేమనుకున్నామని, కానీ అతను కీలకమైన 68 రన్స్ చేశాడని షోయెబ్ తెలిపాడు.

## హోటల్ రూమ్లో కూడా నాకు ప్రైవసీ లేకుంటే ఎలా..? : కోహ్లీ

టీ20 ప్రపంచ కప్ కోసం టీమిండియా ప్రస్తుతం ఆస్ట్రేలియాలో ఉన్న విషయం తెలిసిందే. అక్కడ భారత ఆటగాళ్లు ఓ హోటల్లో బస చేస్తున్నారు. కాగా, మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ ఉంటున్న రూమ్కు సంబంధించిన వీడియో ఒకటి ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. విరాట్ తన వస్తువులను ఎలా జాగ్రత్తగా పెట్టుకున్నాడు? షూ కలెక్షన్స్, అతను వాడే వస్తువులు ఇలా ప్రతీది వీడియోలో చూపించారు. చివరకు వాష్ రూమ్ను సైతం చిత్రీకరించారు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. దీనిపై కోహ్లీ స్పందించారు. సదరు వీడియోను ఇన్స్టాగ్రామ్ వేదికగా షేర్ చేస్తూ.. ఈ వీడియో తన వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించేదిలా ఉందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు."అభిమానులు తమ ఫేవరెట్ ఆటగాళ్లను చూసేందుకు, కలిసేందుకు ఉత్సాహం చూపుతారనే విషయం నాకు తెలుసు. వారి ఆసక్తి, ఉత్సాహాన్ని నేను అర్థం చేసుకోగలను. అలాంటి అభిమానులను ఎప్పుడూ నేను అభినందిస్తాను. కానీ నా గదికి సంబంధించిన వీడియోను చూసి నేను షాకయ్యాను. ఇది నా వ్యక్తిగత స్వేచ్ఛను హరించేలా ఉంది. నా హోటల్ రూమ్లో కూడా నాకు ప్రైవసీ లేకుంటే ఎలా..? ఇలాంటి అభిమానాన్ని నేను ప్రోత్సహించను. ఆటగాళ్ల వ్యక్తిగత స్వేచ్ఛను హరించడం ఏ మాత్రం భావ్యం కాదు. దయచేసి ఆటగాళ్ల ప్రైవసీని గౌరవించండి. మీ వినోదం కోసం వారిని ఆట బొమ్మల్లా పరిగణించొద్దు" అంటూ అభిమానులను కోరాడు.దీనిపై పలువురు సెలబ్రిటీలు సైతం స్పందించారు. విరాట్ భార్య అనుష్కశర్మ, డేవిడ్ వార్నర్ తదితర ఆటగాళ్లు విరాట్కు మద్దతుగా నిలిచారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190